

# రూటు మార్చిన ఆర్టీసీ



15వ పేజీలో...

## టూరిజం వైపు అడుగులు.. వంద డిపోల నుండి 150 బస్సులు..

## అధ్యాత్మిక కేంద్రాలకు, పర్యాటక ప్రాంతాలకు ప్రయాణం..

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ఆర్టీసీ) తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గత 15మాసాలుగా ఆధార్‌కార్డు పైననే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుండగా, కొంతలో కొంత ఆర్థికంగా వెనుకబటగానే కార్పోరేషన్ కనుసన్నల్లో మిగిలిపోయింది. ఆర్థిక లోటు పాట్లను అదిగమించడానికి టిఎస్ఆర్టీసీ కరీంనగర్, హైద్రాబాద్, సికింద్రాబాద్ మూడు రీజనల్ జోన్‌ల పరిధిలోని వంద ఆర్టీసీ డిపోల నుండి శుక్రవారం 150 సెమిలక్సరీ డిలాక్స్ బస్సులతో ఆర్టీసీ తన రూట్‌ను టూరిజం వైపు ఒక్కసారిగా మళ్లించింది.


కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 28, జూన్ 2025 | 16 పేజీలు


# అంగన్వాడి నుండి ప్రతి విద్యార్థిని ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలి

భవిత కేంద్రాలను బలోపేతం చేయాలి.. సమీక్ష సమావేశంలో కలెక్టర్ పమేలా



16లో

# పకడ్బందీగా సిఆర్‌పి విధులు నిర్వహించాలి



16లో

విద్యా శాఖ వర్క్ అడ్జెస్ట్ మెంట్, పాఠశాలల నిర్వహణపై సమీక్ష : జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



















# విధ్వంస పాలన న్యాయం జరిగేంతా వరకు అండగా బిఆర్ఎస్ పార్టీ

### -రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నియోజకవర్గంలో ప్రజా పాలనని చెబుతూ విధ్వంస పాలన చేస్తున్నారని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. సుందరీకరణ అభివృద్ధి పేరిట చిరు వ్యాపారులు దుకాణాలు తొలగిస్తూ వారి జీవనోపాధి లేకుండా చేస్తూ పేదవారి జీవితాలను కాంగ్రెస్ పాలకులు రోడ్డున పడవేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గోదావరిఖని చౌరస్తా సమీపంలో రోడ్డు వెడల్పు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంలో షాపులను కోల్పోయిన వారికి ప్రత్యాహ్నాయంగా కల్పించిన స్థలంలో ఆ షాపుల యజమానులు వేసుకున్న షెడ్లను సోమవారం మున్సిపల్ అధికారులు కూల్చివేయడంతో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి మున్సిపల్ అధికారులు కూల్చిన షెడ్లను పరిశీలించారు. సంబంధిత బాధితులతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని చిరు వ్యాపారులంతా తమ దుకాణాలు మున్సిపల్ అధికారులు ఎప్పుడు కుల్చుతారో అన్న భయంతో బతుకుతున్నారని అన్నారు. దుకాణాలు కూల్చడం... కూల్చిన వాటిని నిర్మించడం మళ్ళీ వాటిని కూల్చడం ఇదేనా ప్రభుత్వ పని అని ప్రశ్నించారు. చిరు వ్యాపారులను షెడ్లను కూల్చిన విషయంలో ఎవ్వరు బాధ్యత వహిస్తారు... వీరికి ఎవ్వరు న్యాయం చేస్తారని ధ్వజమెత్తారు.దుకాణాలు ఎవ్వరు ఇక్కడ నిర్మించుకోమని చెప్పారు అని బాధితులను తాము అడుగగా, తమకు షాపింగ్ కాంప్లెక్స్ పూర్తి అయ్యే వరకు 6 నెలల పాటు ఇక్కడ షాపులు వేసుకోమని మహంకాళి స్వామి, ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ చెప్పారని వారు తెలిపారని అన్నారు. వారు ఇక్కడ దుకాణాలు నిర్మాణం చేసుకోండి అని చెప్పడంతోనే దాదాపు లక్ష రూపాయల వరకు ఖర్చు చేసి షెడ్లను వేసుకున్నారని... దాదాపు నెల రోజులుగా ఇక్కడ నిర్మాణ పనులు జరుగుతుంటే మాట్లాడాని మున్సిపల్ అధికారులు దుకాణాలు పుర్తి అయ్యాకా అర్ధంతరంగా వచ్చి షెడ్లను కూల్చడం ఎంటనీ ఆయన ప్రశ్నించారు. 12 మందికి జరిగిన నష్టానికి బాధ్యులెవ్వరని వారికి నష్టపరిహారం చెల్లించాలని సంబంధిత మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రామగుండంలో కూల్చివేతల పాలన ఆపాలన్నారు. అనంతరం బాధితులతో కలిసి రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల మూలంగా, కార్పొరేషన్ అధికారుల సమన్వయ లోపం కారణంగా నష్టపోయిన చిరు వ్యాపారులకు నష్ట పరిహారం ఇచ్చి, వారికి ప్రత్యామ్నాయంగా వ్యాపారాలు చేసుకోవడానికి స్థలం చూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గోపు ఐలయ్య యాదవ్, నారాయణదాసు మారుతి, జెవి.రాజు, కల్వచర్ల కృష్ణవేణి, ఐత శివ కుమార్, బొడ్డుపల్లి శ్రీనివాస్, అచ్చె వేణు, తోట వేణు, బొబ్బిలి సతీష్, దొమ్మేటి వాసు, సట్టు శ్రీనివాస్, బుర్ర వెంకన్న, కోడి రామకృష్ణ, కుమార్ నాయక్, ఆవునూరి వెంకటేష్, కిరణ్ జీ, తిమోతి, ఆడెపు శ్రీనివాస్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## టీచర్స్ కాలనీలో డ్రైడే ఫ్రై డే

గోదావరిఖని, ప్రభాతవార్త:



రామగుండం నగర పాలక సంస్థ ఆద్వర్యంలో శుక్రవారం టీచర్స్ కాలనీ లోని చిల్డ్రన్స్ పార్క్‌ను పరిశుభ్రం చేసి మొక్కలు నాటి, డ్రైడే డే ఫ్రై డే పురస్కరించుకొని ఇళ్ళల్లో చాలా కాలంగా నిలువ ఉన్న నీటిని పడబోయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల లార్వా పెరిగే అవకాశం ఉన్న పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, సీసాలలో నీరు నిలువ ఉండకుండా చూడాలని అన్నారు. కాలనీలో మరుగు దొడ్డిని శుభ్రం చేశారు. స్వశక్తి మహిళల సహకారంతో పరిసరాల పరిశుభ్రతపై ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేస్తామని డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి ప్రతిజ్ఞ చేయించారు. వేర్వేరుగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ డిఇ షాభాజ్, ఎఇ తేజస్విని, సానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగ భూషణం, కిరణ్, మెప్మా సిఓ శ్వేత, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధూకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, వార్డు అధికారులు, ఆర్‌పిలు, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఛేంజ్ ఆఫ్ క్వార్టర్ కౌన్సెలింగ్

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఆర్‌సిఓఎ క్లబ్‌లో శుక్రవారం సింగరేణి రామగుండం రీజియన్‌లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఛేంజ్ ఆఫ్ క్వార్టర్ కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆర్జీ 1 ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్ హాజరై కౌన్సెలింగ్ నిర్వహించారు. డి, టి2, ఎస్‌టి2 టైప్ క్వార్టర్‌లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సీనియారిటీ, అర్హతచ గ్రేడ్, పదవిని బట్టి క్వార్టర్‌లను కేటాయించారు. మెత్తం 310 క్వార్టర్‌లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్‌ను పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు రంగు శ్రీను, సీనియర్ పర్సనల్ అధికారులు శ్రావణ్ కుమార్, హనుమంత రావు, శ్రీనివాస్, సంక్షేమ అధికారి నాగరాజు, డిప్యూటి సూపరింటెండెంట్ వుట్ల దేవా చారి, సీనియర్ అసిస్టెంట్‌లు శ్రీనివాస్ తదితరులున్నారు.

# పసుపు రైతుల్లో సంతోషం..

- పసుపు బోర్డు నిజామా బాద్ జిల్లాలో ఏర్పాటు
-రేపు నిజాంబాద్ జిల్లాకు కేంద్రమంత్రి అమీషా రాక
-పాల్గొననున్న 30 వేల మంది పైన రైతులు
- హాజరుకానున్న కేంద్ర మంత్రులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:దేశంలోనే మొదటిసారి గా జాతీయ పశు బోర్డు నిజాంబాద్ జిల్లాలో ఏర్పాటు చేయడంతో రైతులలో సంతోషంతో పాటు, పసుపు రైతుల జీవితాలలో వెలుగులు నింద ఉన్నాయి .గతంలో నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ తనను ఎంపీగా గెలిపిస్తే పసుపు బోర్డు నిజాంబాద్లో ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడంతో పాటు ద్రోపాత్రాన్ని కూడా రాసి ఇచ్చాడు తను వాగ్దానం చేసిన విధంగానే కేంద్ర ంలో ప్రధానమంత్రి మోడీతో పాటు ఇతా మంత్రులు ఉత్తర తెలంగాణలో పసుపు పసుపు ఉత్పత్తి సాగు ఎక్కువగా ఉన్నదని పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని తెలుపడంతో కేంద్ర ప్రభుత్వం స్పందించి నిజామాబాదులో జాతీయ పశు బోర్డు ను ఏర్పాటు చేయడానికి సానుకూలంగా స్పందించడంతోపాటు, వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి గత సంవత్సరం క్రితమే పసుపు బోర్డు ఏర్పాటు పై స్థల సేకరణ చేయడంతో పాటు కార్యాలయాలను నెలకొల్పారు. అందులో భాగంగానే ఈనెల 29న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదగా జాతీయ పశు బోర్డు కార్యాలయాన్ని ప్రారంబించనున్నారు. అనంతరం, ఇందూరులో రైతు మహా సమ్మేళన బహిరంగ సభను సుమారు 30 వేల మంది రైతులతో నిర్వహించనున్నారు. అంతకుముందు తెలంగాణ రాజకీయాలలో ప్రత్యేకత సంచరించుకున్న ఎంపీ అరవిందు తండ్రి మాజీ మంత్రి డి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు. నిజాంబాద్ జిల్లాలో జాతీయ బస్సు బోర్డు ఏర్పాటు చేయడంతో ఈ సంవత్సరం అనేక మంది రైతులు ఉత్తర తెలంగాణ జిల్లాలో అధిక మొత్తంలోనే పసుపు పంటను సాగు చేశారు. నిజాంబాద్ జిల్లాలో జాతీయ పశు బోర్డును ఏర్పాటు చేయడంతో ఉత్తర తెలంగాణలోని పశువు పండించే రైతులు సంతోషం వ్యక్తం చేయడంతో పాటు పసుపు రైతుల జీవితాలలో వెలుగులు నిండా నున్నాయని పసుపు రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కాగా నిజామాబాదులో ఈనెల 29 ఆదివారం పసుపు బోర్డు కార్యాలయ ప్రారంభానికి కేంద్ర మంత్రి అమిత్ షా తో పాటు కేంద్ర మంత్రులు పియూస్ గోయల్ ,కిషన్ రెడ్డి బండి సంజయ్ పలువురు ఎంపీలు ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు పాల్గొననున్నారు

# కేజీ వీల్స్ ట్రాక్టర్ రోడ్డుమీద తిరగడం నిషేధం

### -తహసిల్దార్ ధీరజ్ కుమార్

ఓదెల ప్రభాతవార్త:



రోడ్ల పై తిరిగే కేజీ వీల్స్ ట్రాక్టర్ల వాడకం నిషేధమని తహసిల్దార్ ధీరజ్ కుమార్ అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో తహసిల్దార్ ధీరజ్ కుమార్ మాట్లాడుతూ కేజీ వీల్స్ ట్రాక్టర్లతో రోడ్డు పై నడపడం వల్ల రోడ్లు శాశ్వతంగా పాడవుతున్నాయని, గుంతలు అధికంగా ఏర్పడటం వల్ల ప్రమాదాలు సైతం జరుగుతున్నాయని అన్నారు రోడ్ల పై కేజీ వీల్స్ వాడకాన్ని పూర్తి స్థాయిలో నిషేధించామని రోడ్ల పై కేజీ వీల్స్ ట్రాక్టర్ తో ప్రయాణిస్తూ దొరికితే మొదటిసారి 5000 రూపాయల జరిమానా, రెండవసారి 10000 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని, మూడవసారి దొరికిన వారికి 20 వేల రూపాయల జరిమానా విధించడంతో పాటు సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు అదేవిధంగా ట్రాక్టర్ల ద్వారా ఇసుక జిల్లా పరిధి దాటితే 25 వేల జరిమానా విధిస్తామని అట్లాగే ట్రాక్టర్లో లేబర్ ద్వారానే ఇసుక నింపాలని ఒకవేళ జెసిపి సహాయంతో ట్రాక్టర్ల లో ఇసుక రింపితే జెసిపి కి 50 వేల జరిమానా విధిస్తామని తహసిల్దార్ ధీరజ్ కుమార్ అన్నారు తహసిల్దార్ కార్యాలయంలో ఎలాంటి సమస్యలు ఉన్న కానీ అప్లికేషన్ తో పాటు సంబంధిత పత్రాలను దరఖాస్తు ద్వారా సంబంధిత సెక్షన్ లో ఇవ్వాలని ఎవరు దళారిని నమ్మి మోసపోవద్దని తహసిల్దార్ ధీరజ్ కుమార్ అన్నారు అలాగే గ్రామాలలో కేజీ వీల్స్ ట్రాక్టర్లు రోడ్ల పైన తిరగవద్దని తిరిగినచో జరిమానా విధిస్తామని గ్రామాలలో దండోరా ద్వారా తెలుపాలని గ్రామ కార్యదర్శులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఏవో. బి భాస్కర్ ఏఎస్ఐ వీరస్వామి గౌడ్ వివిధ గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు .

## ఎమర్జెన్సీలో పనిచేయని అంబులెన్స్

గోదావరిఖని, ప్రభాతవార్త:

కోల్ ఇండియా జెబిసిసిఐ ఒప్పందం ప్రకారం ప్రతి మైన్‌పై అంబులెన్స్ సౌకర్యం కల్పించాలని గత కొంతకాలంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు డిమాండ్ మేరకు సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జీడికే 2వ గని, జిడికె 11వ గనిలో అంబులెన్స్ ఏర్పాటు చేసినప్పటికీ, ఎమర్జెన్సీ టైంలో ఏర్పాటు చేసిన అంబులెన్స్‌లు పనిచేయడం లేదని సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎస్‌సిఇయు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి అన్నారు. ఈ నెల 24న అండర్ గ్రౌండ్ ఎల్‌హెచ్‌డి సెక్షన్‌లో గ్రూప్ ఇంజనీర్ రాందాస్ అస్వస్థకు గురై ఎమర్జెన్సీలో ఆసుపత్రికి తరలించాలంటే ఆ మైన్‌పై ఉన్న అంబులెన్స్ మోరాయించడంతో బొలెరో తీసుకొచ్చిన పరిస్థితి నెలకొందని, నిన్న 26న సిఎం 2 సెక్షన్‌లో ఉదయం 7 గంటల షిఫ్ట్‌లో పనిచేస్తున్న ఒక ఫిట్టర్ మహిళా ట్రైనీ ఉద్యోగస్తురాలు చెస్ట్ పెయిన్ వస్తుందని అధికారులకు చెప్పగా హుటాహుటిన అండర్ గ్రౌండ్ నుండి పైకి తీసుకొచ్చిన వెంటనే మైన్‌పై ఏర్పాటు చేసిన ఆంబులెన్స్ పని చేయకపోవడంతో ఎమర్జెన్సీలో బొలెరోలో ఏరియా హాస్పిటల్‌కి తీసుకున్న పరిస్థితి ఉందని తెలిపారు. వీరిద్దరి పరిస్థితి నిలకడగా ఉన్నప్పటికీ గత కొంతకాలంగా మారుతున్న పరిస్థితుల దృష్ట్యా హార్ట్ ఎటాక్‌లు ఎక్కువ అవుతున్నాయని, మేనేజ్మెంట్‌ను డిమాండ్ చేయగా అంబులెన్సు ఏర్పాటు చేసినప్పటికీ అవి పని చేసే పరిస్థితి లేదని, ఈ రెండు సంఘటనలు రుజువు చేశాయని తెలిపారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం కండిషన్‌లో ఉన్న అంబులెన్సు, ఒక మెడికల్ అటెండెంట్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## ఇసుక లారీల తనిఖీకి చెక్ పోస్ట్ ఏర్పాటు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని కొండపాక, మల్లారెడ్డి పల్లి, కోర్కల్, పోతిరెడ్డిపల్లి మానేరుల నుండి ప్రభుత్వం ఇసుక రీచ్ లు కొనసాగుతున్నాయి. ఇసుక రీచ్ ల ద్వారా లారీలలో అధిక లోడ్ ను నియంత్రణ తో పాటు తనిఖీకి కోసం జిల్లా కలెక్టర్ సత్పతి పమేలా ఆదేశానుసారం జిల్లా మైనింగ్ రాయల్టీ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు పర్యవేక్షణలో పోలీస్, రెవెన్యూ, మినరల్ డెవలప్‌మెంట్, రవాణా శాఖల తో కలిపి మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ గుజ్జేటి అశోక్ తెలిపారు. ఈ చెక్ పోస్ట్ లో రవాణా శాఖ పోలీస్ గౌస్, రెవెన్యూ ఉద్యోగి రాజు, మినరల్ డెవలప్‌మెంట్ ఉద్యోగులు రమేష్, భాను ప్రకాశ్ లు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై మహిళల నిరసన



ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో అకవతవకులు జరిగాయంటూ బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆరోపించడాన్ని నిరసిస్తూ శుక్రవారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.పలువురు మహిళలు మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తమకు ఇళ్లు మంజూరు కాలేదని,గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇళ్లే తప్ప బీఆర్ఎస్ ఇచ్చిందేమీ లేదన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు మళ్లీ నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నదని గుర్తు చేశారు. అధికారంలో ఉన్న ఇయ్యనోళ్లు ఇప్పుడు ఇచ్చోటోళ్లను విమర్శించడం తగదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులంతా అర్హులని, సొంత ఇల్లు లేని నిరుపేదలేనని పేర్కొన్నారు. అయినప్పటికీ వాస్తవాలు తెలుసుకోకుండా రసమయి బాలకిషన్ తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు. ఇళ్లకు అడ్డుపడితే ఫలితం అనుభవించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు.ఎమ్మెల్యే ను విమర్శించే అర్హత రసమయికి లేదని మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి,మాజీ ఎంపీటీసీ సభ్యురాలు పుష్పలత స్పష్టం చేశారు.ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేని రసమయికి ఇందిరమ్మ ఇళ్ల పథకం గురించి మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిదని వారు ప్రశ్నించారు. ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరవుతున్నాయని, సొంతింటి కళ సాకారమవుతున్న వేళ లబ్ధిదారుల్లో సంతోషాన్ని లేకుండా చేయడం రసమయికి తగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపైన,ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పైన అసత్యపు ఆరోపణలు చేస్తే సహించమని మహిళలు హెచ్చరించారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

### - భౌతిక కాయానికి నివాళులు


ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం సీతంపేట గ్రామానికి చెందిన మహిళా కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షురాలు బండి శ్రీదేవి భర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండి రమేష్ అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. శుక్రవారం రమేష్ భౌతిక కాయాన్ని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, బిసి సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి సందర్శించి నివాళి అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బండి రమేష్ మృతి చెందడం బాధాకరమని, ఇది కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన వెంట మాజీ సర్పంచ్‌లు పులిపాక నగేష్, లింగం రామన్న, కాంగ్రెస్ నాయకులు సదయ్య, కూరాకుల పర్వతాలు, గంగుల కుమార్, దుంద్ర మధూకర్ తదితరులున్నారు.

## వృద్ధ మహిళ చోరీ కేసులో నిందితుడి అరెస్ట్

గంగాధర,ప్రభాత వార్త:



గంగాధర బస్టాండ్ లో జూన్ 14వ తేదినా నమిలిగుండపల్లి గ్రామం వేములవాడ మండలానికి చెందిన గోలి వజ్రమ్మ 80 సంవత్సరాల వయసుగల వృద్ధురాలి వద్ద మాయ మాటలు చెప్పి నమ్మించి ఆమె దగ్గర నుండి బంగారం చోరీ చేసిన నిందితుడి ఆచూకీనీ పోలీసులు సీసీ కెమెరాల సహాయంతో మరియు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిందితుడు మళ్ళీ గంగాధర బస్టాండ్ లో మరొక మహిళా దగ్గర బంగారం చోరీ చేసే ప్రయత్నం చేస్తుండగా పోలీసులు పట్టుకొని అరెస్టు చేయడం జరిగింది. అయితే నిందితుడునీ విచారించగా గంగాధరలో మాత్రమే కాకుండా బాన్సువాడ, నర్సంపేట లలో రాష్ట్రవ్యాప్తంగా 86 కేసులలో నిందితుడి గా ఉన్నట్లు గుర్తించడం జరిగింది .నిందితుని దగ్గర నుండి సుమారు నాలుగు తులాల బంగారం రికవరీ చేయడం జరిగింది. ఈ కేసు దర్యాప్తులో చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, గంగాధర ఎస్సై వంశీకృష్ణ, సీసీఎస్ సబ్ ఇన్స్పెక్టర్ నాగరాజు,మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### - పంచాయతీ కార్యదర్శి భద్రు
### - సందరెల్లిలో ఫ్రై డే డ్రై డే కార్యక్రమం

ముత్తారం, ప్రభాతవార్త:



ప్రతీ ఒక్కరూ వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఖమ్మంపల్లి పంచాయతీ కార్యదర్శి భద్రు అన్నారు. శుక్రవారం మండలంలోని ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి సందరెల్లి గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్త్, అంగన్‌వాడీ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్లాస్టిక్ డబ్బాలు, టైర్లు, డ్రమ్ములను పరిశీలించి, చాలా రోజులుగా నిల్వ ఉన్న నీటిని తొలగింపజేయించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని, ఇంటి పరిసరాల్లో ఎక్కడా కూడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం దుర్గ, ఆశా వర్కర్ సరిత, అంగన్‌వాడీ టీచర్ పాల్గొన్నారు.

## పీడీఎస్ బియ్యం పట్టివేత

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు పంపిణీ చేస్తున్న పిడిఎస్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి సేకరించిన సన్నబియ్యాన్ని టీవీఎస్ ఎక్సెల్ పై తరలిస్తుండగా ముస్తఫా నగర్ శివారులో పట్టుకున్నారు. ప్రజల వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి రైస్ మిల్లులో అధిక ధరకు విక్రయించడానికి వెళ్తున్న కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం భవానీపేట గ్రామానికి చెందిన నరేందర్, బానోతు మోహన్ లను పట్టుకున్నట్లు ఏఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. బియ్యంతో పాటు టీవీఎస్ ఎక్సెలను అదుపులోకి తీసుకొని కేసు నమోదు ఇరువురిని రిమాండ్ కు తరలించినట్లు వివరించారు. పట్టుకున్న వారిలో ఏఎస్ఐ తో పాటు పోలీసు సిబ్బంది శీను లు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

## ద్విచక్ర వాహన దొంగల ముఠా అరెస్ట్

### ◆33 వాహనాలు స్వాధీనం
### ◆సిసిఎస్, టూటౌన్ పోలీసుల జాయింట్ ఆపరేషన్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:






కరీంనగర్ రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో పలు ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న ఆరుగురు సభ్యుల ముఠాను కమిషనరేట్ పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి 33 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు కమిషనరేట్ కేంద్రంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిందితులను మీడియా ముందు హాజరు పరిచి సిపి గౌస్ ఆలం వివరాలు వెల్లడించారు. గత కొన్ని నెలలుగా ద్విచక్ర వాహనాలు చోరీకి గురవుతుండడంతో కేసులు నమోదు చేసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సిసిఎస్ పోలీసులతో కలిసి టూటౌన్ పోలీసులు ప్రత్యేక బృందంగా ఏర్పడి నిందితుల కోసం గాలింపులు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం పద్మనగర్ ప్రాంతంలో త్రిబుల్ రైడింగ్ వెళుతున్న ఆరుగురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని స్టేషన్కు తరలించి తమదైన శైలిలో విచారించగా కరీంనగర్ రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో వాహన దొంగతనాలకు పాల్పడినట్లు అంగీకరించడంతో వారి వద్ద నుండి 33 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాల విలువ సుమారు 12:30 లక్షలు ఉంటుందని సిపి తెలిపారు. నిందితులు మహబూబ్నగర్ జిల్లా వెంకీచెర్లకు చెందిన పంతులు నవీన్ (24), గన్నేరువరం మండలం చొక్కా రావు పల్లెకు చెందిన పెంటి బాలు (24), చందుర్తి మండలం మల్యాల కు చెందిన పెద్ది నాగరాజు (29), ముత్తారం మండలం కేసనపల్లి కి చెందిన చిందం సాయి ప్రసాద్ (24), గంగాధర మండలం లింగంపల్లికి చెందిన తోట మధు(28), సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంటకు చెందిన కుంభాల సురేష్ (35)లుగా గుర్తించారు. నిందితులపై కరీంనగర్ వన్ టౌన్ లో 6 కేసులు, టూ టౌన్ లో 8 కేసులు, త్రీ టౌన్ లో 1, రూరల్ పోలీస్ స్టేషన్ లో 2, కొత్తపెల్లి పోలీస్ స్టేషన్లో 3, వేములవాడ పోలీస్ స్టేషన్ లో 2 కేసులు నమోదయి ఉన్నట్టు సిపి తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన టూ టౌన్ సిసిఎస్ సిబ్బందిని సిపి అభినందించారు. ఈ సమావేశంలో టౌన్ ఏసిపి వెంకటస్వామి ఇన్స్పెక్టర్లు కోటేశ్వర్ ,సృజన్ రెడ్డి, జాన్ రెడ్డి, శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాటిపల్లి రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల గాంధీనగర్ జగిత్యాల కు చెందిన కట్ట ఆదిత్య తండ్రి పేరు రవి, 17 సంవత్సరాలు 2025 జూన్ 26 నాడు రాత్రి సుమారు 8 గంటలకు తన యొక్క పల్సర్ మోటార్ సైకిల్ పైన కోరుట్ల వైపు నుండి జగిత్యాలకు వస్తున్న క్రమంలో తాటిపల్లి గ్రామంలోని బస్ స్టాప్ వద్దకు రాగానే తాటిపల్లి గ్రామ రోడ్ లో నుండి మెయిన్ రోడ్ ఎన్ హెచ్ 63 పైకి వచ్చిన పూదారి శ్రీనివాస్ వెళ్తున్న మోటార్ సైకిల్ ను వెనుక నుండి గుద్దడంతో వారు ఇరువురు రోడ్డుపై పడి రక్త ఆసుపత్రికి తరలించగా శుక్రవారం కట్ల ఆదిత్య అనునథడు ఆసుపత్రిలో చికిత్స పొందు మరణించినాడు మృతుని తండ్రి కట్ట రవి ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

## హోమియోపతి ఆసుపత్రి ప్రారంభం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు అధ్యక్షులు చెరుకుపల్లి రాజేష్ బాబు కోరుట్లలో ఆదర్శ్ నగర్ ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా రాష్ట్ర అధ్యక్షుడు భోగ రవికుమార్ ఆధ్వర్యంలో హోమియోపతి ఆసుపత్రి ప్రారంభించారు. ప్రతి శుక్రవారం హోమియోపతి డాక్టర్ సాంబార్ అశోక్ అందుబాటులో ఉంటారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక అష్టలక్ష్మి దేవాలయం, శ్రీ వెంకటేశ్వర ఆలయం, శ్రీ సీత రామాలయం, శ్రీ గుండు వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో ట్రస్ట్ సభ్యులు అంతా పూజలు నిర్వహించుకున్నారు అనంతరం లక్ష్మీ నరసింహ యోగేశ్వర ఆశ్రమంలో శ్రీ వల్లభ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చెరుకుపల్లి రాజేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు భోగ రవికుమార్, ట్రస్ట్ సభ్యులు చేతుల మీదుగా చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ముక్కా దామోదర్, ఉపాధ్యక్షులు సంపేట మల్లయ్య, కార్యదర్శి తుమ్మనపల్లి మహేష్, నియోజకవర్గ ఇన్చార్జి అడువాల ప్రభాకర్,అడువాలా స్వరూప, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఆడెపు నరేష్, బాదం రాజేందర్, తోటరాజు, ఎగుర్ల భాగ్యలక్ష్మి, సాంబార్ మహేష్, సాంబార్ సంతోష్, ఎడెల్లి రాజారాం, చదుల రామన్న, గోడికె మనోహర్, అడ్డగట్ల వెంకటేశం, చందా నాగేందర్, అల్లే రవి, గోడికె రాధా కిషన్, గోనే శ్రీహరి, రాచనారపు వెంకట కృష్ణయ్య, కైరం కొండ రాజా గంగాధర్, నల్ల శంకర్, చిలువేరి నరసయ్య, జడల సమ్మయ్య, చిదురాల రాము, గుండేటి లక్ష్మీరాజం తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ మీడియం పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మెరుగైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ రఫీ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని ఉర్దూ మీడియం పాఠశాలను స్థానిక ఎంపీడీవో రామకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అబ్దుల్ రఫీ మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు టాయిలెట్స్ సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, మధ్యాహ్న భోజనం చేసేందుకు కిచెన్ తోపాటు హాల్ నువ్వు నిర్మాణం చేయించాలని ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులకు పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎంఐఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు

## చెల్పూర్ లో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం

**జమ్మికుంట (హుజురాబాద్ రూరల్), ప్రభాత వార్త:** హుజురాబాద్ డిప్యూటి డిఎం, హెచ్ ఓ డాక్టర్ చందు ఆధ్వర్యంలో శుక్రవారం హుజురాబాద్ మండలం చెల్పూర్ లో డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఆకస్మికంగా చెల్పూర్ పిహెచ్సిని ఆయన సందర్శించారు. అనంతరం గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి వారికి వ్యాధుల వ్యాప్తి గురించి వివరించారు. పలు గృహాలను సందర్శించి నిర్లక్ష్యంగా ఇంటి ఆవరణలో వదిలేసిన టైర్లను, కొబ్బరి చిప్పలను వాటిలో నిలువ ఉన్న నీటిని, పెరుగుతున్న దోమల లార్వాలను గృహాలకు సంబంధించిన యజమానులకు చూపించి అటువంటి నీటిని పారబోయించి కొబ్బరి చిప్పలను, టైర్లను తీసి పారవేశారు. నీరు నిల్వ ఉండడం వల్ల వచ్చే వ్యాధుల గురించి వాటి వలన నష్టాల గురించి ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ మధు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగ ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్ ను విడుదల చేసిన మాదిగ నాయకులు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో మాదిగ ఆత్మీయ సమ్మేళనం వాల్ పోస్టర్ ను మాదిగ సంఘం నాయకులు అంబాల రాజు ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్య అతిథిగా హాజరైన జమ్మికుంట వ్యవసాయం మార్కెట్ కమిటి చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం చేతుల మీదుగా వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదిగ సంఘం నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ మాదిగ ఆత్మీయ



సమ్మేళనం కార్యక్రమాన్ని హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక, మాదిగ కుటుంబ సభ్యులు, మేధావులు, ప్రజా ప్రతినిధులు, సోదర, సోదరీమణులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు పెద్ద ఎత్తున వచ్చి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘం నాయకులు ఆకనపల్లి భద్రయ్య, పాతకాల ప్రవీణ్, లింగంపల్లి అన్వేష్, మోరే ప్రశాంత్, ఇమ్మడి రాజు, రాచపల్లి రాజ్ కుమార్, సప్పి రజినీకార్, మారపల్లి సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటండి

-- నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్

**కమలాపూర్, ప్రభాత వార్త:**



ఏక్ పెడ్ మాకీ నామ్ పేరుతో సహకార సంఘాల తరపున మొక్కలు నాటడం చాలా సంతోషకరమణి నాబార్డ్ ఏజీఎం ఎల్. చంద్రశేఖర్ అన్నారు. ప్రపంచ సహకార దినోత్సవం పురస్కరించుకొని హన్మకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని సహకార సంఘం భవనం ఆవరణంలో ఏక్ పెడ్ మా కీ నామ్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ సహకార సంఘాల తరపున మొక్కలు నాటడం చాలా సంతోషకరమని అన్నారు. సహకార సంఘాలు, ప్రజలు మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం సహకార సంఘాల బలోపేతానికి, పర్యావరణ పరిరక్షణకు చాలా ముఖ్యమైనదని అన్నారు. సహకార సంఘాలు, ప్రజలు కలిసి మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ డీఎల్ఓ సంజీవ రెడ్డి, ఆడిట్ అధికారి కోదండరాం, అసిస్టెంట్ రిజిస్టర్ అజారుద్దీన్, పిఎసిఎస్ చైర్మన్ పేరాల సంపత్ రావు, వ్యవసాయ అధికారి మండల రాజ్ కుమార్, డైరెక్టర్లు తక్కలపల్లి సత్యనారాయణ రావు, రమేష్ బాబు, బావని రాజేశ్వర రావు, పాక కుమారస్వామి, మాజీ సర్పంచ్ అంకతి సాంబయ్య, సీఈఓ చోటేమియా, సిబ్బంది చందర్, డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలతో అనారోగ్యం

-- డాక్టర్ కూరపాటి రమేష్



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఒకవేళ బానిసైతే ఆరోగ్యంతో పాటు జీవితం కూడా నాశనం అవుతుందని డాక్టర్ కూరపాటి రమేష్ అన్నారు. కూరపాటి హాస్పిటల్, హుజురాబాద్ జమ్మికుంట ఐఎంఎ ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మత్తుపదార్థాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితాలను నాశనం చేసే మత్తు పదార్థాలకు యువత బానిస కారాదని, వాటికి దూరంగా ఉండాలని అన్నారు. మత్తు పదార్థాల వాడకాన్ని వ్యతిరేకంగా మనం అందరం ఒకవైపు నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్, డాక్టర్ పి. శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ విద్యాసాగర్, డాక్టర్ సురేష్, కూరపాటి హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ నిరసన

**కోరుట్ల, ప్రభాతవార్త :**



పట్టణంలోని నంది చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం పెద్దాపూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ గౌడ్ అనే వ్యక్తి తన అనుచరులతో కలిసి ధర్నా చేశారని, తనపై దాడి చేసిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. పోలీసులు కల్పించుకొని సర్ది చెప్పడంతో ధర్నా విరమించారు. అనంతరం పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన తిరుపతి గౌడ్ అనే వ్యక్తికి ప్రభుత్వం కేటాయించిన భూమిని చదును చేస్తుండగా తనపై అదే గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, శ్రీకర్ రెడ్డి అనే వ్యక్తులు అకారణంగా దాడి చేశారని చట్టపరంగా చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్ గౌడ్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు.

## కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా రవీందర్

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా రవీందర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా పనిచేసిన మారుతి ప్రసాద్ బదిలీ పై హైదరాబాద్కు వెళ్లగా హైదరాబాదులో విధులు నిర్వహిస్తున్న రవీందర్ కోరుట్లకు నియమితులయ్యారు శుక్రవారం బాధ్యతలు చేపట్టగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా బాధితుల స్వీకరించిన కమిషనర్ రవీందర్ మాట్లాడుతూ కోరుట్ల పట్టణ అభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని కోరారు. ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా తమకు దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిష్కరిస్తామని ప్రజలకు సూచించారు.

## మైనార్టీ, మోడల్ స్కూల్ సందర్శించిన అడిషనల్ కలెక్టర్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త : కోరుట్ల పట్టణ శివారులోని మైనార్టీ పాఠశాల, మండలంలోని కల్లూర్ గ్రామం శివారులో గల ఆదర్శ మోడల్ స్కూల్ లను జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్. లత శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఆవరణలను, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. అడిషనల్ కలెక్టర్ వెంట ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, తహసిల్దార్ కృష్ణ చైతన్య రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి ్మ సేవా సమితి అధ్వర్యంలో ప్రతి శుక్రవారం జ్యేష్ట మాసం, కృష్ణ పక్షం, విదియ పర్వ దినం పురస్కరించుకొని,అమ్మవారికి కుంకుమార్చన,లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు.మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రంతో ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు.ప్రతి శుక్రవారం అమ్మవారి ప్రసాధంగా మాతలకు సమర్పించబడతాయని మాతలు అందరు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించగలరని కోరారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, అర్చకుల,చిలుకముక్కు నాగరాజు,మహిళా సమితి సభ్యులు జయశ్రీ, అన్నపూర్ణ ఖితదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్.ఐ కృష్ణ సాగర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల ఎస్.ఐ గా బాధ్యతలు స్వీకరించిన కృష్ణ సాగర్‌రెడ్డి శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అంద జేశారు.

## పొలాస పశు వైద్య ఉపకేంద్రాన్ని సందర్శించిన ఏడి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో పశువైద్య ఉప కేంద్రాన్ని అసిస్టెంట్ డైరెక్టర్ జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ శుక్రవారం సందర్శించారు అనంతరం బిల్డింగును పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ కారోబార్ల ముందస్తు అరెస్టు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:




గ్రామపంచాయతీ కారోబార్ల తమ డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడికి పారిశుధ్య కార్మికులు పిలుపునిచ్చిన సందర్భంగా జగిత్యాల రూరల్ మండలంలోని గ్రామ పంచాయతీ కారోబార్లను రూరల్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారుఅరెస్టు అయినా వారిలో జగిత్యాల మండల గ్రామపంచాయతీ కారోబార్ల అధ్యక్షులు వేముల భరణి వెల్దుర్తి జిల్లా నాయకులు ఆకుల కిరణ్ తాటిపల్లి అబ్దుల్లా చల్గల్ సాయి తిమ్మాపూర్ రొండి శంకర్ నర్సింగాపూర్ వంశీ దరూర్ గంగాధర్ అంతర్గం తదితరులు ఉన్నారు.

## బిసి హాస్టల్ తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ పొలాస గ్రామంలో బీసీ హాస్టల్ ను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి డాక్టర్ బోనగిరి నరేష్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు హాస్టల్లో ఉంటున్న 16 మంది పిల్లల ఏమేమి మెనూ తినడానికి పెడుతున్నారు వారి ఆరోగ్య పరిస్థితి గురించి హాస్టల్ వార్డెన్ చిగుర్ల రవిని అడిగి తెలుసుకున్నారు అనంతరం వంట సామానుతో తో పాటు ఆయిల్ ప్యాకెట్స్ బాగున్నాయా లేదా అని పరిశీలించారు కచ్చితంగా పిల్లలకు నిబంధనల ప్రకారం భోజనం పెట్టాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి తిరుపతి నాయక్ వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కందుకూరి పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనర్లు వాహనాలు నడిపితే కేసులు

**- ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం**

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల ఎస్పీ ఆదేశాల మేరకు శుక్రవారం జగిత్యాల ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం ఆధ్వర్యంలో వాహనాల స్పెషల్ డ్రైవ్ నిర్వహించారుఈ సందర్భంగా 25 మంది మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతుండగా వారిని అదుపులోకి తీసుకున్నారు. వాహనాలను స్వాధీనం చేసుకొని మైనర్ల తల్లిదండ్రులకు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించారు.వాహనాల సరియైన పత్రాలు చూపిస్తే పెనాల్టీ విధించి వాహనాలను అందజేస్తామని ట్రాఫిక్ ఎస్ఐ మల్లేశం తెలిపారు. మునుముందు మైనర్లకు తల్లిదండ్రులు వాహనం ఇవ్వరాదని సూచించారు.

# జగిత్యాల వార్త



## నూతన ఎస్ఈని సన్మానించిన ఉద్యోగులు

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జిల్లా ట్రాన్స్‌కో ఎస్ఈగా బాధ్యతలు చేపట్టిన బి సుదర్శన్ ను శుక్రవారం జగిత్యాల జిల్లా ఐ ఎన్ టి యూ సి అధ్యకులు, విద్యుత్ శాఖ 327 యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంజీ నాయిక్ ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగులు మర్యాద పూర్వకముగా కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జగిత్యాల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శంకర్, రాజమల్లు, బాలు వేణుగోపాల్ రెడ్డి, ప్రసాద్, ప్రకాశ్,ప్రమోద్ సుమన్ ఉద్యోగ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి యూనిట్లతో మహిళల ఆర్థికభివృద్ధి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి చల్ గల్ అంతర్గం గ్రామాల్లో మహిళ సంఘాల సభ్యులు ఏర్పాటు చేసుకున్న వివిధ యూనిట్లను జిల్లా సెర్ప్ ఎపిడీ సునీత శుక్రవారం రోజున పరిశీలించారుచలగల్ గ్రామంలో పి.యం.ఎఫ్. యం.ఇ. ద్వారా ఏర్పాటు చేసిన పిండి గిర్నీ అల్లం వెల్లుల్లి కారం పసుపు యూనిట్లను డైరీ యూనిట్ ని అంతర్గం గ్రామ సభ్యురాలు డిమార్ట్ వద్ద ఏర్పాటు చేసిన టీ టిఫిన్ బిర్యానీ హోటల్ తదితర యూనిట్ల ను సందర్శించారు ఈ సందర్భంగా ఎపిడి సునీత మాట్లాడుతు మహిళ సంఘాల సభ్యులు ఆదాయభివృద్ధి కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందజేస్తున్న పలు సంక్షేమ పథకాలకు సంబందించి జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి పర్యవేక్షణ లో మహిళ శక్తి కార్యక్రమాల ద్వారా అభివృద్ధి చెందెల సెర్ప్ సిబ్బంది తో ప్రణాళికలు రూపొందించి బ్యాంక్ లింకేజి స్త్రీనిధి గ్రామ సంఘం రుణాలు, ఇతర సబ్సిడీ రుణాల ద్వారా అందించి యూనిట్స్ ఏర్పాటు చేయించి మహిళల ఆర్థికాభివృద్ధి కి పాటు పడేలా చేయడం జరుగుతుందని అన్నారు అనంతరం వి.ఓ.ఏ.ల ద్వారా ఉల్లాస్, టాస్ ఆన్లైన్ లో నమోదు ప్రక్రియను పరిశీలించారు వెంట నాన్ ఫామ్ డి.పి.యం. వెంకటేశం మండల ఎపియం వి.గంగాధర్ సీ. సీ. పి. గంగారాం వి. ఓ. ఏ. లు లౌక్య విజయ యూనిట్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## స్టేట్ హైవే గుర్తించిన ప్రమాద స్థలాలు

### జిల్లాలో నాలుగు బ్లాక్ స్పాట్స్ ప్రమాదాల నివారణకు చర్యలు

### జగిత్యాల జిల్లా రవాణా శాఖ అధికారి భద్ర నాయక్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో నాలుగు యాక్సిడెంట్లు బ్లాక్ స్పార్ట్సను రాష్ట్ర హైవే గుర్తించిందని జై చాలా జిల్లా రవాణా శాఖ అధికారి బద్రి నాయక్ పేర్కొన్నారు. జైచర్ల జిల్లాలోని టీ తాగేసేవాణ్ కరీంనగర్ నుండి రాయపట్నం వరకు 4 బ్లాక్ పాట్లను గుర్తించగా అందులో ఒకటి వెల్కటూర్ మండలం స్థలం పెల్లి వద్ద 2 కొత్తపేట బస్టాండ్ వద్ద మూడు రాజారాం పల్లె ఎక్స్ రోడ్డు వద్ద నాలుగు వెల్కటూర్ బ్రిడ్జి వద్ద ఉన్న ప్రాంతాలను యాక్సిడెంట్ ప్రాంతాలని స్టేట్ హైవే పేర్కొందని తెలిపారు.. ఈ నాలుగు యాక్సిడెంట్లు ప్రాంతాలను రోడ్లు భవనాల శాఖ అధికారులు పోలీసు అధికారులు ట్రాన్స్పోర్ట్ రోడ్ స్టేఫ్టీ అధికారులతో పరిశీలించి, ప్రమాదాల నివారణకై పలు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు

# విద్యా,వైద్య సౌకర్యాల కల్పనకు చర్యలు

**◆పాఠశాల నిర్మాణానికి బిఆర్ఎస్ ఎంపీ నిధులు**

**రూ.40 లక్షలు మంజూరి**

**◆కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



తన నియోజకవర్గ పరిధిలో విద్య, వైద్య సౌకర్యాల కోసం,అలాగే నిరుద్యోగ యువతకు ప్రైవేటు సెక్టార్ లో ఉద్యోగాల కల్పనకు శాయశక్తులా కృషి చేస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలో శితిలావస్థలో ఉన్న ప్రభుత్వ హైస్కూల్ ను శుక్రవారం కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఆర్డీవో శ్రీనివాస్ తో కలిసి సందర్శించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. పాఠశాల శిథిల వ్యవస్థలో ఉందని, రానున్న వర్షాకాలంలో తీవ్ర వర్షాలు కురిస్తే కూలిపోయే ప్రమాదం ఉందని ఇటీవల కరీంనగర్ లో జరిగిన సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి వివరించానని,దీనికి మంత్రి స్పందించి,వెంటనే కలెక్టర్ కు విషయం తెలిపి,మెట్ పల్లి పాఠశాలలో ఉన్న విద్యార్థులను వేరే ఏదైనా భవనంలోకి మార్చాలని కలెక్టర్ సత్యప్రసాద్ ను ఆదేశించడం జరిగిందన్నారు.అలాగే నూతన పాఠశాల భవన నిర్మాణానికి రూ.కోటి నిధులు ఇవ్వాలని బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ దామోదర్ రావు కు విన్నవించగా..వెంటనే ఎంపీ స్పందించి,రూ.40 లక్షలు నిధులు మంజూరు చేశారని తెలిపారు.అనంతరం పాటశాల పరిసర ప్రాంతాలలో,తరగతి శిథిలావస్థలో ఉన్న గదులను సందర్శించి,శితిలవస్థలో ఉన్న భవనం కూల్చివేయడానికి అనుమతులు రాగానే,తొందరలోనే నూతన భవన నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నామని స్కూల్ యాజమాన్యానికి ఎమ్మెల్యే వివరించారు.ఎమ్మెల్యే వెంట తహసీల్దార్ శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ మోహన్,ఎంఈఓ చంద్రశేఖర్,నాయకులు మారు సాయిరెడ్డి,బంగారుకాళ్ల కిషోర్, గడ్డం రాజారెడ్డి,పీసు తిరుపతి రెడ్డి,ఎలాల దశరథ్ రెడ్డి,డాకూరి వెంకటేష్,ఒజ్జెల శ్రీనివాస్,అర్జున్, మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజనిర్వహించిన కాంగ్రెస్ నాయకులు


మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం లోని పలు గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ళకు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం భూమి పూజ చేశారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇన్చార్జ్ జువ్వడి నరసింగరావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి నాయకత్వం లో మండలంలోని రేగుంట సంఘం శ్రీరాంపూర్ వాల్గొండ పాతధామరాజు పల్లి గ్రామాల్లో 50 ఇళ్లకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో పాటు స్థానిక నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి మాజీ ఎంపీపీ నల్ల రాజన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతాదపు ల నరసయ్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శిరాజోజి సదానంద చారి , కొప్పర హనుమంతు,గడ్డం శ్రీనివాస్, గున్నా ల శ్రీనివాస్, మరిపెల్లి మల్లయ్య, సిరిపురంరవీందర్ సిల్వేరి రాములు మహమ్మద్ రఫీ జితేందర్ కిషన్ గౌడ్ జ లపతి మోతే మనోహర్ అసిఫ్ ఏనుగు రాజారెడ్డి మిట్టపల్లి రాజేశ్వర్ రెడ్డి రమేష్ మోహన్ రెడ్డి, జమాల్, రవి, రొండ్ల రాజా రెడ్డి, గాజ్జుల రాజా రెడ్డి, కొత్తూరి గంగారెడ్డి, కిరణ్, సురేష్, శ్రీనివాస్,ఎల్క కమలాకర్,తదితరులు పాల్గొన్నారు.

# మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మెట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రహరీ గోడ లేక పోవడంతో కళాశాల ప్రాంగణంలో సీసీ (క్లోజ్డ్ సర్క్యూట్) కెమెరాలను ఏర్పాటు చేశామని.దాంతో కళాశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను తిలకించడానికి ఈ కెమెరాలు ఎంతో దోహదపడతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కళాశాలలో మొత్తం ఏడు సీ సీ కెమెరాలను ఏర్పాటు చేశామని, వాటితో కళాశాలలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలను తిలకించడానికి వీలు కలుగుతుందని అన్నారు. కళాశాల బోధన, బోధనేతర సిబ్బంది నిర్ణయాల మేరకు ఈ సీ సీ కెమెరాలను కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేశామని అన్నారు.ఈ కళాశాల ప్రాంగణంలో ప్రహరీ గోడ లేని కారణంగా రాత్రి,పగటి సమయాల్లో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి మద్యాన్ని సేవించి, ఖాళీ బాటిళ్లను అక్కడే వదిలి వేస్తున్నారని, దాంతో కళాశాల ప్రాంగణమంతా అపరిశుభ్రతకు నిలయంగా మారుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న, కళాశాల అకాడమిక్ కో ఆర్డినేటర్ బిల్ల రాజేందర్, కామర్స్ హెచ్ ఓ డి ఏ. మనోజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ డివిజన్

# ఇంజనీర్‌గా మధుసూదన్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



మెటుపల్లి విద్యుత్ డివిజన్ లో డివిజనల్ ఇంజనీర్ గా జి.మధుసూదన్ నియామకం కాగా..పట్టణంలోని విద్యుత్ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈసందర్భంగా గత కొన్ని సంవత్సరాలుగా ఖాళీ ఉన్న డివిజన్ ఇంజనీర్ స్థానంలో మధుసూదన్ నియమకానికి ఎన్పీడిసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేయడం పట్ల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు.నూతన డీఈ మదుసూదన్ ను ఇంజనీర్లు, అకౌంట్స్ అధికారులు,పలు కార్మిక సంఘాలు ఘనంగా సన్మానించారు.ఈసందర్భంగా డీఈ మధుసూదన్ మాట్లాడుతూ..మెటుపల్లి డివిజన్ ను విద్యుత్ సమస్యల పరిష్కారానికి అభివృద్ధి పథంలో నడిపించడానికి వినియోగదారులు,రైతులకు పారదర్శక సేవలు అందించడానికి అందరు ఉద్యోగుల సహకారం అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఈ గంగారాం,ఏడీఈ లు మనోహర్, రఘుపతి,ఏఈలు,సబ్ ఇంజనీర్లు,కార్మిక సంఘాల నాయకులు రాజవీరు,లక్ష్మణ్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త



# పారిశుద్ధ్య పనులు పరిశీలన

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ఒక మార్పు అభివృద్ధికి మలుపు100 రోజుల ప్రణాళికలో భాగంగా పట్టణంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులు మున్సిపల్ కమిషనర్ మోహన్ శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా జనసంచార ప్రదేశాలైన గవర్నమెంట్ హాస్పిటల్,కొత్త బస్టాండ్ లో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన అనంతరం,కమిషనర్ మాట్లాడుతూ..పట్టణంలోని జనసంచార ప్రదేశాలైన గవర్నమెంట్ హాస్పిటల్,కొత్త బస్టాండ్ పారిశుద్ధ్య పనులు చేపట్టి అక్కడ వెలువడిన చెత్తను ట్రాక్టర్ల ద్వారా లిఫ్ట్ చేయించి,బ్లీచింగ్ పౌడర్ చల్లడం జరుగుతుందని పేర్కొన్నారు.హాస్పిటల్స్,బస్టాండ్ లోపల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,పట్టణంలోని జనసరించార ప్రదేశాలైన పాత బస్టాండ్,బస్ డిపో ఏరియా, కూరగాయల మార్కెట్ క్లీనింగ్ చేసి ప్రతిరోజు చెత్త లిఫ్ట్ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెట్ పల్లి పట్టణ,మండలానికి చెందిన 43 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శుక్రవారం పంపిణీ చేశారు.ఈసందర్భంగా 43మంది లబ్ధిదారులకు గాను రూ.10,45,000/ల విలువగల చెక్కులను అందచేసినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మారు సాయిరెడ్డి,బంగారుకాళ్ల కిశోర్,అంగడి పురుషోత్తం,గడ్డం రాజారెడ్డి,పీసు తిరుపతి రెడ్డి,ఎనగందుల శ్రీనివాస్,ఒజ్జెల శ్రీనివాస్,ఆకుల ప్రవీణ్,అర్జున్,తదితరులు పాల్గొన్నారు.

# పేదల కలలు సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం**

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :

పేదల కలలు సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం అన్నారు. పట్టణంలోని 7వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన సంధర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు ఆదేశాల మేరకు శుక్రవారం భూమి పూజ చేసిన కాంగ్రెస్ పార్టీ మెటుపల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లిం గం,7వ వార్డు ఇంచార్జ్ అబ్దుల్ జాకీర్.ఈ కార్యక్రమంలో జాజాల రాజ గోపాల్, రాజారెడ్డి, ముఖీమ్, మున్సిపాల్ వార్డ్ అధికారులు అల్తాఫ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సిరిసిల్ల వార్త



## పుస్తకాల అమ్ముతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*

ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులను ఇబ్బందులు పెడుతూ పాఠశాలలోని పుస్తకాలు కొనాలని అధికంగా వసూలు చేస్తున్నారని విద్యార్థి సంఘం నాయకుడు కంచర్ల రవి గౌడ్ అన్నారు. శుక్రవారం అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకోవాలని డి ఈ ఓ కు వినతి పత్రం రవి గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ మధ్యతరగతి కుటుంబాలకు చాలా భారమవుతుందన్నారు. ప్రవేట్ పాఠశాలలో ఫీజు బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . పాఠశాల ఆవరణలో బుక్స్ అమ్ముతున్న



పాఠశాలలను కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. తీసుకోకపోతే ఆందోళన కార్యక్రమాలు చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వడ్లూరి సాయి కిరణ్ షేక్ అప్రోచ్ కోడం వెంకటేష్, ఎండి అజ్జు తిరుమలే రాకేష్ మొగిలి రంజిత్ తదితరులు పాల్గొన్నారు

## హోం గార్డ్స్ సిబ్బంది సంక్షేమానికి ప్రత్యేక చర్యలు

*సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త*

జిల్లాలో పని చేస్తున్న హోం గార్డుల సంక్షేమాన్ని ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్పి బి గితే మహేష్ అన్నారు. డిజిపి కార్యాలయం నుండి వచ్చిన ఉలెన్ జాకెట్స్ , రెయిన్ కోట్స్ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అందజేశారు . ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్స్ పోలీసు శాఖలో అంతర్గత భాగమని,పోలీసులతో పాటే నిరంతరం తమ సేవలను అందిస్తున్నారని,ప్రతి పోలీస్ స్టేషన్లో పోలీసు సిబ్బందితో బాటు విధులు నిర్వహిస్తున్నారని, క్లిష్ట పరిస్థితులలో కూడా వివిధ బందోబస్తు విధుల్లో చాలా సమర్థవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు.హోమ్ గార్డ్స్ అధికారులు,సిబ్బంది ఎవరికైన సమస్యలు ఉంటే నేరుగా తనని



సంప్రదించవచ్చని,రాష్ట్ర పోలీస్ శాఖ సిబ్బంది కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు.నిరంతరం ఎండనకా, వాననకా రాత్రింబవళ్ళు కష్టపడి పని చేసే సిబ్బందికి అత్యవసర సమయాలలో ఉలెన్ జాకెట్స్ , రెయిన్ కోట్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.విధి నిర్వహణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని,క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో పనిచేస్తూ నిబంధనలు ఉల్లగిస్తే భవిష్యత్తులో శాఖ పరమైన ఇబ్బందులు ఎదురవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ లు యాదగిరి, మధుకర్, హోమ్ హార్డ్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి.

*ముస్తాబాద్ ,ప్రభాతవాముస్తాబాద్*




మండలంలో గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు చెల్లించాలని కార్మికులు ప్రజా దర్బార్ ముట్టడి లో భాగంగా సిఐటియు గ్రామపంచాయతీ కార్మిక మండల అధ్యక్షులు లోకిని శ్రీనివాస్. ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ ముట్టడికి వెళుతున్న మండల కార్మికులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా సిఐటియు కార్మిక మండల అధ్యక్షులు లోకిని శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ ఛానల్ ద్వారా గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతి నెల కార్మికుల ఖాతాలలో వేతనం జమ చేయాలని అలాగే పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాటి బాబు. లచ్చిగారి రమేష్. బిక్షపతి. శ్రీనివాస్ నర్సింలు అశోక్. లక్ష్మణ్. చంద్రకళ లక్ష్మి ్మ రేణుక వివిధ గ్రామాల కార్మికులు పాల్గొన్నారు

## ఘనంగా బోజ్జా తారకం జయంతి వేడుకలు

*గంభీరావుపేట, ప్రభాతవార్త:*

సామాజిక, నిరుపేదలకు న్యాయం కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు బోజ్జా తారకమని పలువురు కొనియాడారు. బొజ్జ తారకం జయంతి వేడుకలు శుక్రవారం సాయంత్రం గంభీరావుపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నిరుపేదల న్యాయం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తిని కొనియాడారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దోసల చంద్రం, జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్, నాయకులు రెడ్డి మల్ల రాజనర్స్, దోసల విజయ్ కుమార్, దోసల ఉపేంద్ర, తోడేటీ సుదర్శన్, ఏడ పోయిన ప్రభాకర్, బాలయ్య, దోసల రాజనర్స్ దోసల రామచంద్రం, పిట్ల రఘు, దోసల శంకర్, బరిగేల అభిలాష్, జీవన్, దాసరి చంద్రం, నాందేడ్ అనిల్ కుమార్, దాసరి నారాయణ, దోసల గోపాల్, బరిగేల నాంపల్లి లతోపాటు పలువురు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధి నిర్మూలన ప్రధాన లక్ష్యం

*ఇల్లంతకుంట,ప్రభాతవార్త*



2025 సంవత్సరం చివరి నాటికి మన దేశం నుండి క్షయ వ్యాధిని నిర్మూలించడమే లక్ష ్యంగా ప్రభుత్వం పని చేస్తుందని డాక్టర్ కట్ట రమేష్ పేర్కొన్నారు.ప్రధాన మంత్రి టీబీ ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండలములోని గాలిపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్/పల్లె దవాఖాన ఆధ్వర్యంలో శుక్రవారం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో రోగులకు క్షయ వ్యాధి నిర్మూలన,బి పి,షుగర్, రక్త హీనత పరీక్షలు చేశారు.అనంతరం అవగాహన అవగాహన కల్పించారు.శిబిరంలో 96 మందికి పైగా టీబి స్క్రీనింగ్ చేయగా అందులో 22 మంది అనుమానితుల నుంచి స్ఫుటం శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపించామన్నారు. 14 మంది లక్షణాలు ఉన్న వాళ్లని ఎక్స్ రే గురించి వేములవాడ ఏరియా ఆసుపత్రి కి తరలించారు.ఈ సందర్భంగా పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ మాట్లాడుతూ బీపీ, షుగర్ ,క్యాన్సర్ మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, అలాగే పొగ త్రాగే వారు ఎక్కువగా క్షయ వ్యాధికి గురయ్యే అవకాశాలు అధికంగా ఉన్నాయన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి దగ్గు,జ్వరం,ఆకలి లేకపోవడం,రాత్రి చెమటలు పట్టడం,బరువు తగ్గడం, కఫంలో రక్తం లాంటి లక్షణాలు ఉన్న వారు తెమడ పరీక్ష చేయించుకోవాల్సిందిగా సూచించారు.క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలల పాటు ఉచితంగా పరీక్షలు మరియు మందులు ఇస్తామన్నారు. అలాగే నిక్షయా పోషణ ద్వారా వ్యాధిగ్రస్తులకు నెలకు వేయి రూపాయలు పౌష్టికాహారం కొరకు ఇవ్వడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో సీనియర్ సూపర్ వైజర్ జేత్య , ఏం ఎల్ హెచ్ పి నవనీత,సూపర్ వైజర్ జవహర్,శోభా రాణి,ఏ ఎన్ ఎమ్ కవిత,ఆశాలు, ప్రజలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గంభీరావుపేట ఎస్సైగా రమాకాంత్

*గంభీరావు పేట, ప్రభాతవార్త:*

గంభీరావుపేట ఎస్సైగా నేరెళ్ల రమాకాంత్ శుక్రవారం చార్జి తీసుకున్నారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్సైగా పనిచేసిన ప్రేమానందం బదిలీ కాగా ఆయన స్థానంలో ఎల్లారెడ్డిపేట ఎస్సైగా పనిచేసిన రమాకాంత్ ఇక్కడ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు

## ఇందిరమ్మ ఇండ్లు త్వరగా ప్రారంబించాలి

*!వీర్నపల్లి ప్రభాత వార్త:*

ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పనులు తొందరగా ప్రారంభించాలని మండల ఎంపిడిఓ అన్నారు వీర్నపల్లి మండల కేంద్రంలోని ఎస్సి కాలనీ లో శుక్రవారం రోజు మురికి కాల్వ నిర్మాణం అలాగే ప్రస్తుతం ఉన్నటువంటి డ్రైనేజి నుండి చెత్త తొలగింపు పారిశుధ్యం పనులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనుల పురోగతిని ఎంపిడిఓ వాజీద్ గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి కారోబార్ లతో కలసి పరిశీలన చేయడం జరిగింది ఇ సందర్బంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను త్వరగా ప్రారంభించి పనులను వేగవంతం చేయాలనీ లబ్ధిదారులతో అన్నారు

## రైతులు ఆందోళన చెందావద్దు త్వరలో సమస్య పరిష్కరిస్తాం

*వీర్నపల్లి ప్రభాత వార్త:*

వీర్నపల్లి మండల మద్దిమల్ల కంచర్ల వీర్నపల్లి గ్రామాల రైతులు మా భూ పట్టాలు మాకు ఇవ్వాలని 9 వ ప్యాకేజీ పైప్ లైన్ బాధిత రైతులు వీర్నపల్లి తహసీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం రోజు ఆందోళన చేపట్టిన బాధిత రైతులు 9 వ ప్యాకేజీ పైపులైన్ లో నష్టపోయిన భూమీతో పాటు రైతులకు ఉన్న మొత్తం పట్టాలు గల్లంతు అయ్యాయని ప్రభుత్వం వెంటనే పట్టాలు కోల్పోయిన రైతులకు పట్టాలు ఇస్తూ రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు ఇట్టి విషయమై సోమవారం ఛలో కలెక్టరెట్ ముట్టడికి పిలుపునిచ్చిన 9 వ ప్యాకేజీ బాధిత రైతులు ఇట్టి విషయమై ఇంచార్జి ఎమ్మార్వో ముక్తార్ పాషాను వివరణ కోరగా మూడు రెవెన్యూ గ్రామాలలో 9 వ ప్యాకేజి పైప్ లైన్ పనుల వివరాలను రెవిన్యూ డివిజనల్ అధికారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని, మద్దిమల్ల గ్రామ రైతుల భూ పట్టాల వివరాలు 9 వ ప్యాకేజి పైప్ లైన్ కు రైతులు ఇచ్చిన భూమి,రావలసిన రైతుభరోసా డబ్బుల వివరాలు పట్టాదారు పాస్ బుక్ లో తొలగించిన భూమి వివరాలు పరిశీలించడం జరిగిందని కంచర్ల గ్రామ వివరాల పరిశీలన పూర్తి చేసి త్వరలోనే వీర్నపల్లి గ్రామ రైతుల వివరాలు ఒక్కటి రెండు రోజుల్లో పూర్తి చేసి రైతుల భూమి వివరాలు, రైతు భరోసా డబ్బులు ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందాని రైతులు ఆందోళనకు దిగవద్దని రైతుల సమస్యను పరిస్కరిస్తామని అన్నారు

## మండల బిజెపి కార్యవర్గం ఎన్నిక

*.ముస్తాబాద్,ప్రభాతవార్త*



రాజన్న సిరిసిల్ల జిల్లా : ముస్తాబాద్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల శాఖ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో తేది 27 శుక్రవారము నాడు జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి,ఆదేశానుసారం మండల కార్యవర్గ నియామకం ఎన్నిక నిర్వహించా రు.ఉపాధ్యక్షులు లు గా కాసోడి రమేశ్, గుండవేణి తిరుపతి, చికోటి మహేశ్, బెదుర ప్రశాంత్ ప్రధాన కార్యదర్శి: ఎదునూరి గోపికృష్ణ,బుచ్చెల్లి మహేశ్వరి, కార్యదర్శులుగా:నర్ర ప్రశాంత్ సర్దాని నందం, నాంపల్లి కనుకయ్య ,మీస స్వామి, కోశాధికారిగా: జిల్లెల్ల మల్లేశం ను నియమించారు. అనంతరం 34 మంది కార్యవర్గ సభ్యులను నియమించారు.

## భారతీయ జనతా పార్టీ సిరిసిల్ల పట్టణ శాఖ కార్యవర్గం నియామకం

*సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త*



సిరిసిల్ల పట్టణ భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యవర్గం శుక్రవారం పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో నియమించారు . ఉపాద్యక్షులు మోర శ్రీహరి, అంకారపు రాజు , కాంబోజ శ్రీధర్ పల్లికొండ నర్సయ్య ప్రధాన కార్యదర్శి కొండ నరేష్, మేర్గు శ్రీనివాస్, కార్యదర్శులు కోడం రవి, సూరం వినయ్ , పంపరి అర్జున్ , కోడం శ్రీనివాస్ కోశాధికారి ఇంజపూరి మురళి 33 మంది కార్యవర్గ సభ్యులను నియమించారు.

# వైభవంగా పూరీ జగన్నాథ రథయాత్ర

## హరే కృష్ణ నామ స్మరణతో రథయాత్రలో పాల్గొన్న వేలాది మంది భక్తులు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:







ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన పూరీ జగన్నాథ రథయాత్ర పట్టణంలో వేలాది భక్తుల హరే కృష్ణ నామ స్మరణతో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ప్రతి ఏటా ఆషాడ మాస శుక్ల పక్ష విదియ నాడు ఈరథయాత్ర ను ప్రారంభించి,తొమ్మిది రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా జగన్నాథ స్వామి తన సోదరుడు బలభద్రుడు,సోదరి సుభద్రతో కలిసి 12వ శతాబ్దానికి చెందిన ప్రధాన ఆలయం నుండి గండిచా ఆలయానికి యాత్రగా వెళ్తారని, పురాణాల ప్రకారం గండిచా ఆలయం స్వామి వారి జన్మస్థలం గా భక్తులు విశ్వసిస్తారని పేర్కొన్నారు.జగన్నాథ రథయాత్ర పట్టణంలో వెంకట్రావుపేట శివారు జాతీయ రహదారిపై నుండి ప్రారంభమై కొత్త బస్టాండ్, పాత బస్టాండ్,బస్ డిపో మీదుగా మహాలక్షి ్మ ఆలయం వరకు భక్తుల భజనలు,నృత్యాల మధ్య ఘనంగా నిర్వహించారు. రథయాత్ర లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు,బిజెపి రాష్ట్ర నాయకులు సురభి నవీన్,టీపీసీసీ నాయకులు కల్వకుంట్ల సుజిత్ రావు లు పాల్గొని,రథాన్ని లాగడంతో పాటు,సేవ కార్యక్రమంలో పాలు పంచు కున్నారు.రథయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మెటుపల్లి సిఐ అనిల్ కుమార్ పర్యవేక్షణలో,మెటుపల్లి, మల్లాపూర్ ఎస్ఐ లు కిరణ్ కుమార్,రాజు లు సిబ్బందితో కలిసి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్,కాంగ్రేస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిపిరెడ్డి అంజిరెడ్డి,మాజీ జెడ్పిటీసీ,ఎంపీపీ లు ఆకుల లింగారెడ్డి,మారు సాయిరెడ్డి,యూత్ కాంగ్రేస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లక్ష ్మణ్,పెద్దాపూర్ ఇస్కాన్ హరే కృష్ణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యమపురికి దారులు
## గ్రానేట్ బండ రాళ్ల లారీలు

చిగురుమామిడి, ప్రభాత వార్త :

ఎటువంటి కనీస నిబంధనలు పాటించకుండానే యథేచ్ఛగా జనావాసాల,



వాహనాల రద్దీ ని సైతం లెక్క చేయకుండా లారీల్లో గ్రానేట్ బండలను తరలించుకుంటూ లక్షలాది రూపాయల వ్యాపారం చేసుకుంటున్నారు. లారీల్లో గ్రానేట్ బండలను తరలించాలంటే సంబంధిత అధికారుల అనుమతులు తప్పనిసరి అయినప్పటికీ నిబంధనలు తుంగలోకి తొక్కి లారీలో ఉన్న బండ రాళ్ళు కిందకు జారి పడకుండా ఉండే జాగ్రత్తలు పాటించడం లేదని, కనీసం తాళ్ళ సాయంతో కట్టుదిట్టంగా తరలించడం కూడా లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. పొద్దంతా అన్ని రకాలైన వాహనాలు రోడ్డుపై ఉంటాయాని, జన సమర్థం కూడా ఎక్కువ ఉన్న నేపథ్యంలో ఆసమయం లో గ్రానేట్ రాళ్ళను తరలిస్తే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతాతాయని అంటున్నారు. కేవలం రాత్రి సమయంలో అయితే గ్రానేట్ లారీల్లో బండ రాళ్ళ తరలింపులో ఎటువంటి నష్టం ఉండదని, ఆ విధంగా ఆజ్ఞలు జారీ చేయాలని, నిరంతరం గ్రానేట్ బండ రాళ్ళ లారీల సామర్థం, ఫిట్ నెస్ వంటి వాటిని అధికారులు తనిఖీలు చెయ్యాలని మండల ప్రజలు అంటున్నారు. ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన తర్వాత బాధిత కుటుంబాలకు దిక్కు ఎవరిని ప్రశ్నిస్తున్నారు. గడిచిన కొద్ది రోజుల కింద లారీడ్రైవర్ల నిరక్ష ్య డ్రైవింగ్ వలన రెండు పెద్ద గ్రానేట్ బండ రాళ్ల రోడ్డుమీద పడిన విషయం తెలిసిందే. ప్రాణాప్రాయం తప్పడం తో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

## నాడు విద్యార్థులతో కళకళ...
## నేడు తగ్గిన విద్యార్థుల సంఖ్య

### - చందుర్తి ప్రాథమిక పాఠశాల తీరు

చందుర్తి జూన్ 27 ప్రభాత వార్త:

చందుర్తి ప్రాథమిక పాఠశాల ఒకప్పుడు వందలాది మంది విద్యార్థులతో కళకళలాడేది...ప్రస్తుత విద్యా సంవత్సరం విద్యార్థుల సంఖ్య తగ్గింది. చందుర్తి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసిన వికృతి లక్ష్మీ ్మనారాయణ పది సంవత్సరాల పాటు ఇక్కడే పనిచేసి పాఠశాల బలోపేతానికి ఎంతగానో కృషి చేశాడు, తన సొంత పాఠశాలగా భావించి విద్యార్థుల సంఖ్యను భారీగా పెంచాడు, గత సంవత్సరం వికృతి లక్ష్మీ ్మనారాయణ వేములవాడ పట్టణానికి బదిలీ కావడంతో విద్యార్థుల సంఖ్య భారీగా తగ్గింది, వికృతి లక్ష్మీ ్మనారాయణ ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన గత సంవత్సరం పాఠశాలలో 300 కు పైగా విద్యార్థులు ఉన్నారు, 300 మందికి ప్రభుత్వం నలుగురు ప్రభుత్వ ఉపాధ్యాయులను నియమించగా దీనికి తోడు లక్ష్మీ ్మనారాయణ తన సొంత డబ్బులను వెచ్చించి మరో నలుగురిని విద్యా వాలంటీర్లను నియమించి పాఠశాలను మండలంలో అగ్రస్థానంలో నిలిపారు, ప్రస్తుతం లక్ష్మీ ్మనారాయణ బదిలీ కావడంతో ఈ పాఠశాలలో ప్రస్తుతం 113 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు, ఉన్న విద్యార్థులలో సగం మంది విద్యార్థులు తగ్గడంతో పాఠశాల కల తప్పింది, చందుర్తి మండల కేంద్రంలో ప్రైవేటు పాఠశాల ఉండడంతో ఆ పాఠశాలతో పాటు, వేములవాడ,రుద్రంగి ప్రైవేట్ పాఠశాలకు అధిక సంఖ్యలో విద్యార్థులను తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలకు పంపిస్తున్నారు, ప్రభుత్వ పాఠశాలలకు శుక్రవారం సాధారణ సెలవు ప్రకటించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు, తరచు ప్రభుత్వ పాఠశాలలకు ఆప్షనల్ హాలిడేలు, ఇతర సెలవులు ప్రకటించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాల వైపు మొగ్గు



## హోటల్లో ఆది సందడి

### ప్రజలు, నాయకులతో ముచ్చటించిన ప్రభుత్వ విప్

చందుర్తి, జూన్ 27 ప్రభాతవార్త :



చందుర్తి మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యక్రమాలకు విచ్చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చాయ్ హోటల్లో సందడి చేశారు. శుక్రవారం సాయంత్రం చందుర్తి మండల కేంద్రంలో చాయ్ హోటల్ కు వచ్చిన ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ చాయ్ తాగుతూ స్థానిక పాత్రికేయులతో, ప్రజలు,నాయకులతో సరదాగా ముచ్చటించారు. గతంలో పదవిలేని సమయంలో కూర్చొని సమస్యలపై చర్చించడం జరిగిందని ప్రస్తుతం పదవి రావడంతో ఇదే హోటల్లో తిరిగి ప్రజలు నాయకులతో చర్చించడం సంతోషంగా ఉందన్నారు. స్థానిక ఛాయ్ హోటల్ లో కి ప్రభుత్వ విప్ శ్రీనివాస్ రావడంతో స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

## 66 మంది లబ్ధిదారులకు
## కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేత

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండలం లో 16 గ్రామాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణ లక్షి ్మ షాదీ, ముబారక్ చెక్కులను శుక్రవారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు, కార్యక్రమంలో మల్యాల తహసిల్దారు వసంత, ఎంపీడీవో స్వాతి, గిర్ధవార్ తిరుపతి, కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి ,మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు శంకర్ గౌడ్, వెల్మ లక్ష్మారెడ్డి, సంత ప్రకాష్ రెడ్డి , మ్యా క లక్ష ్మణ్ ,శనిగ రపు తిరుపతి, నక్క అనిల్, మిట్టీ శ్రీనివాస్, బండి రవి, నాగులపేట సంజీవ్, లక్ష ్మణ చారి, హరినాథ్, ఇమామ్, ముప్పారపు సాగర్, ముద్నా మల్లేశం, వీర బత్తిని పృథ్వీరాజ్, పాల్గొన్నారు

## స్టేడియం నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు పంపండి

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:


హుజురాబాద్ లో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి బిజెపి జిల్లా అధ్యక్షుడు గతంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ స్టేడియంకి అవసరమయ్యే ప్రతిపాదనలు పంపించాలని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్యను కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి ప్రతిపాదనలు పంపాలని కమిషన్ కోరారు. కమిషనర్ సమ్మయ్య స్పందించి పంపిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మిని స్టేడియం నిర్మిస్తామని హామీలిచ్చి అమలు చేయలేదన్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి హుజురాబాద్ లో మినీ స్టేడియం ఏర్పాటు చేస్తామని ప్రతిపాదనలు పంపించమని, హుజురాబాద్ ప్రాంతంలో ఎంతో మంది ప్రతిభ వంతులైన క్రీడాకారులు ఉన్నారని, స్టేడియం లేక ఇబ్బందులకు గురవుతున్నారని, మున్సిపల్ కమిషనర్ తో చర్చించి ప్రతిపాదనలు పంపించామని పేర్కొన్నారు.



# నగరంలో ట్రాఫిక్ సమస్యలపై సిపి సమీక్ష

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:





కరీంనగర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్యల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సిపి గౌష్ ఆలం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డ్రంక్ అండ్ డ్రైవ్ అమలు చేసే విధానం, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారి వాహనాలను సురక్షి త కస్టడీలోకి తీసుకోవడం, కోర్టులో హాజరుపరిచి నిందితులకు జరిమానాలు, శిక్షలు పడేలా తీసుకుంటున్న చర్యలపై ఆయన ఆరా తీశారు. అంతేకాకుండా ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారిని గుర్తించి ఫోటోల ద్వారా ఈచలాన్లు విధించడం వంటి అంశాలపై కూడా చర్చించారు. మోటార్ సైకిల్ సైలెన్సర్లను మార్చి అధిక శబ్దాన్నిచ్చే సైలెన్సర్లను బిగించి శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్న వారిని గుర్తించి, శుక్రవారం పోలీస్ కమీషనర్ సమక్షంలో పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో రోడ్డు రోలర్ సహాయంతో 243 సైలెన్సర్లను ధ్వంసం చేసినట్లు తెలిపారు. నగరంలో పార్కింగ్ సమస్య ఉందని దానిని అధిగమించేందుకు మున్సిపల్ అధికారులతో చర్చించి తగిన ప్రదేశాలను గుర్తించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని కమీషనర్ వెల్లడించారు. కరీంనగర్‌లో నేటి నుండి సీసీటీవీ కెమెరాల ద్వారా ట్రాఫిక్ నిబంధనల పర్యవేక్షణ జరుగుతోందని ఆయన చెప్పారు. ముఖ్యమైన ట్రాఫిక్ ఉల్లంఘనలైన ట్రాఫిక్ సిగ్నల్ జంపింగ్, సీట్ బెల్ట్ లేకుండా డ్రైవింగ్, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సెల్ ఫోన్ ఉపయోగించడం, ట్రిపుల్ రైడింగ్, అతివేగం/ర్యాష్ డ్రైవింగ్ వంటి నిబంధనలలో దేనినైనా ఉల్లంఘించిన వాహనదారులకు ట్రాఫిక్ చలాన్లు జారీ చేయబడతాయని కమీషనర్ హెచ్చరించారు. కరీంనగర్ నగర పౌరులు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను ఖచ్చితంగా పాటించి పోలీసులకు సహకరించాలని సిపి కోరారు.

# డాక్టర్ భూంరెడ్డికి పద్మశ్రీ ఇవ్వాలి

## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లాలో శుక్రవారంఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పర్యటించి, పలువురిని పరామర్శించారు. జాగృతి నాయకుడు జాడి శ్రీనివాస్ నివాసానికి వెళ్ళారు. అనంతరం ఇటీవలే మరణించిన డాక్టర్ భూంరెడ్డి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం గంగ్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జక్కం సంపత్ ఇటీవల మరణించారు, వారి నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. బిసి సంఘాల్లో చాలా చురుకుగా సంపత్ పాల్గొన్నారని వారి కుటుంబానికి అండగా ఉంటానని వారు అన్నారు. అదేవిధంగా ఇటీవలే మరణించిన డాక్టర్ భూంరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆమె మాట్లాడుతూ తెలంగాణలోనే మొట్టమొదటి జనరల్ సర్జన్, కరీంనగర్ కు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ భూంరెడ్డి పద్మశ్రీ అవార్డు ఇవ్వాలన్నారు. దేశ మొదటి ప్రధాని నెహ్రూకి, ఢిల్లీ ఎయిమ్స్ లో చికిత్స చేసిన డాక్టర్ భూమ్ రెడ్డి విదేశాలకు వెళ్లే అవకాశాలు వచ్చినా వదులుకొని కరీంనగర్ వైద్య సేవలు అందించారని గుర్తు చేశారు. అందుకే ఆయనను పేదల డాక్టర్ అంటారని తెలిపారు. వైద్య రంగానికి ఎన్నో సేవలు అందించిన డాక్టర్ భూమ్ రెడ్డికి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ఇచ్చి గౌరవించాలన్నారు. కరీంనగర్ వైద్య పితామహుడిగా భూమ్ రెడ్డికి పేరు ఉందన్నారు. ఆయన కరీంనగర్ కే ఒక ల్యాండ్ మార్క్ తెచ్చుకున్నారని అన్నారు. ఆనాడు మారుమూల ప్రాంతంగా ఉన్న కరీంనగర్ లో యురాలజీ, న్యూరో సర్జరీ సేవలను ఆయన అందుబాటులోకి తెచ్చారని అన్నారు. కరీంనగర్ ప్రాంత విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తేవడానికి చల్మెడ



వైద్య కళాశాల స్థాపనలో కీలకంగా వ్యవహరించారన్నారు. రేకుర్తి కంటి ఆస్పత్రి, సుశ్రుత క్యాన్సర్ హాస్పిటల్ స్థాపనలో కీలకంగా వ్యవహరించారని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ, ఐఎంఏలోనూ విశిష్ట సేవలు అందించారన్నారు. వైద్యరంగంలో ఆయన సాగించిన కృషికి అనేక గోల్డ్ మెడల్స్ అందుకున్నారని తెలిపారు. డాక్టర్ భూంరెడ్డికి పద్మశ్రీ అవార్డు ఇప్పించడానికి స్థానిక ఎంపీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ కృషి చేయాలని కోరారు. కవిత వెంట జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షురాలు దావ వసంత, బిసి కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్, జాగృతి నాయకులు జాడి శ్రీనివాస్, తానిపర్తి తిరుపతి రావు, పొన్నం అనిల్ గౌడ్, బిసి సంఘం నాయకులు వారాల శ్రీనివాస్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యం యాదవ్ తదితరులు ఉన్నారు.

# అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:



అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని వచ్చే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సంస్థాగత బలోపేతం మరియు స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్త సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఇన్చార్జులు పీసీసీ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకట స్వామి అంజన్ కుమార్ మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ మరియు మండలాల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారుమాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ...జగిత్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందిరాబోయే స్థానిక సంస్థాలలో జగిత్యాల నియోజకవర్గంలోని 5 మండలాలతో పాటు 2 మున్సిపాలిటీ లలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం అన్నారురాష్ట్రంలో జగిత్యాల స్థానిక సంస్థలలో ఎన్నికలలో గెలుపులో ముందు ఉంటుంది అన్నారు డబల్ బెడ్రూం డబల్ బెడ్రూం అసలు 4 ,000 ఇండ్లకు శ్రీకారం చుట్టింది జీవన్ రెడ్డి అన్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



కరీంనగర్ వార్త

## అల్ఫోర్స్‌లో ఘనంగా

# బోనాల ఉత్సవాలు

కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:



బోనాల పండుగ తెలంగాణ రాష్ట్రానికి ప్రతీక అని కులమతాలకు అతీతంగా జరుపుకునేటువంటి పండుగని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, వి.ఎన్.ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ బోనం ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి అమ్మవారికి పూజా కార్యక్రమాన్ని నిర్వహించి బోనాల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆషాడమాసంలో జరుపుకునే బోనాల పండుగ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చాలా గొప్పగా వేడుకగా కుటుంబ సభ్యుల మధ్యన దేదీప్యమానంగా జరుపుకుంటారని తెలిపారు. రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాదులో నెలరోజులపాటు తెలుగు ప్రజలందరూ వారి కుటుంబ సభ్యులతో కలిసి బోనాల పండుగను ఘనంగా జరుపుకుంటారన్నారు. ఆషాడమాసంలోని ప్రతి ఆదివారం రోజున వివిధ రూపాలలో మహంకాళి మాతను కొలుస్తారని ఆ సాంప్రదాయాన్ని నేటికీ కొనసాగిస్తూ వారిమీద ఆశీస్సులు ఉంటాయన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సైతం ఈ సంప్రదాయాన్ని కొనసాగించడం అమ్మవారి ఆశీస్సులనే అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరు తెలంగాణ రాష్ట్ర సాంప్రదాయమైన బోనాల పండుగను ఘనంగా జరుపుకుని ప్రతి ఇంట సుఖ సంతోషాలతో పాటు ఆయురారోగ్యాలు వర్ధిల్లాలని పూజలు చేసి అమ్మవారిని ప్రార్థించాలని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు

# శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

పలు అభివృద్ధి పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. శుక్రవారం సప్తగిరి కాలనిలోని కోదండ రామాలయం పక్కన సప్తగిరి కాలని కమ్యూనిటీ భవన నిర్మాణానికి పది లక్షలు కేటాయించి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. కిసాన్ నగర్ లోని క్రిస్టియన్ స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణానికి పది లక్షలు మంజూరు చేసి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక నాయకుల, ప్రజల కోరిక మేరకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపడుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి ఒకవైపు సంక్షేమం ఒకవైపు కొనసాగు తోందన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా నిధులు వెచ్చించి ప్రజల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు వాడగొండ బుచ్చిరెడ్డి, దిండిగాల మహేష్, తుమ్మల రమేష్ రెడ్డి, గౌతమ్ రావు, రామయ్య, కేశవరెడ్డి, రాజిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



# రూట్ మార్చిన టిఎస్ ఆర్టీసీ..టూరిజం వైపు అడుగులు..

**వంద డిపోల నుండి 150 బస్సులు.. అధ్యాత్మిక కేంద్రాలకు, పర్యాటక ప్రాంతాలకు ప్రయాణం..**





**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్ఆర్టీసీ) తెలంగాణ రాష్ట్ర ప్రజలకు గత 15మాసాలుగా ఆధార్‌కార్డు పైననే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తుండగా, కొంతలో కొంత ఆర్థికంగా వెనుకబటగానే కార్పోరేషన్ కనుసన్నల్లో మిగిలి పోయింది. ఆర్థిక లోటు పాట్లను అదిగమించడానికి టిఎస్ఆర్టీసీ కరీంనగర్, హైద్రాబాద్, సికింద్రాబాద్ మూడు రీజనల్ జోన్‌ల పరిధిలోని వంద ఆర్టీసీ డిపోల నుండి శుక్రవారం 150 సెమిలక్సరీ డిలాక్స్ బస్సులతో ఆర్టీసీ తన రూట్‌ను టూరిజం వైపు ఒక్కసారిగా మళ్లించింది. ఒక ఆర్టీసీ డిపో పరిధిలోని 400-500 కిలోమీటర్ల లోపు ఉన్న పరిధిలోని అధ్యాత్మిక కేంద్రాలకు, పర్యాటక కేంద్రాలకు ఒక్కరోజే 5400మంది ప్రయాణికులను ముందస్తుగా టికెట్ రిజర్వేషన్ చేసినవారికి ఉదయం 6గంటల నుండి, రాత్రి 8గంటల వరకు 150 బస్సులు రాష్ట్రంలోని నలుమూలాలు చుట్టు చుట్టివచ్చాయి. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి డిపో మేనేజర్ రవీంద్రనాథ్ గత 10రోజులుగా విస్తృతమైన ప్రచారం, మీడియా, సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేసి హుజురాబాద్ బస్టాండ్ నుండి ఒక వ్యక్తి కేవలం 700 రూపాయల చొప్పున, పిల్లలకు 400 చొప్పున అడ్వన్స్ బుకింగ్ చేసి, శుక్రవారం ఉదయం వచ్చిన ప్రయాణికులతో బస్సు ముందు కొబ్బరికాయ కొట్టి, డిపో మేనేజర్ రవీంద్రనాథ్, ఆర్టీసీ సిబ్బంది పచ్చ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. హుజురాబాద్ నుండి బయలుదేరిన బస్సు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి ఆలయం, అక్కడి నుండి బయలు దేరి కొలనుపాకలోని జైన దేవాలయంతో పాటు 13శతాబ్దంలో ప్రతిష్టించిన సోమనాధేశ్వర శివాలయాన్ని ప్రయాణికులకు దర్శిమింపజేసారు. భోజనాల అనంతరం వరంగల్‌లోని భద్రకాళి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, హుజురాబాద్‌కు తిరుగు ప్రయాణ మయ్యారు. ప్రయాణికులకు పులిహోర, మినరల్ వాటర్ సౌకర్యం ఉచితంగా కల్పించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధేశాల మేరకు ఆర్టీసీ కార్పోరేషన్‌ను మరింత ఆర్థికంగా బలోపేతం చేస్తూ, రాష్ట్రం లోని ప్రజానికానికి తక్కువ ఖర్చుతో సురక్షితమైన భద్రతతో కూడిన రవాణా సౌకర్యం కల్పించి, రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలలోని ఆధ్యాత్మిక కేంద్రాలకు, పర్యాటక కేంద్రాలకు ఎక్కడికైన సరిపడ ప్రయాణికులు సిద్ధమైతే ఆర్టీసీ బస్సులు నడపడానికి సిద్ధంగా ఉన్నట్లు డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. కరీంనగర్ పాత జిల్లా పరిదిలోని హుజురాబాద్ నుండి ఒక బస్సు బయలు దేరగా, కరీంనగర్, మెట్‌పల్లి, గోదావరిఖని, వరంగల్ డిపోల నుండి రెండేసి బస్సుల చొప్పున అనేక అధ్యాత్మిక కేంద్రాలకు బయలుదేరి వెళ్లాయి. ఒక్క యాదగిరి గుట్టలోనే 50 ఆర్టీసీ బస్సులు ప్రయాణికులను చేరవేసాయి. ఆర్టీసీ అధికార యంత్రాంగం చాలా కాలం తర్వాత తెలంగాణ టూరిజం మాదిరిగానే ఆర్టీసీ టూరిజం పేరున ప్రజలకు చేరువై వారు కోరుకున్న ప్రదేశాలకు తీసుకెళ్లాడానికి సంసిద్ధం కావడం. దీనికి తోడు ఆహారం, మంచినీరు అందించడం పట్ల ప్రయాణికులు ఆర్టీసీ తీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కాకతీయ విద్యా సంస్థల పై విద్యాశాఖ కమీషనర్ కు ఫిర్యాదు



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** కాకతీయ విద్యాసంస్థలపై విద్యాశాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు సామాజిక కార్యకర్త గట్టు సాయిరాం ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట పట్టణంలోని కృష్ణవేణి విద్య సంస్థ పేరు మీద కాకతీయ బ్రిలియంట్ విద్యాసంస్థ నడుస్తుందని అనేక సార్లు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని తెలిపారు. ఒక పక్క ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చెయ్యాలని చూస్తుంటే అధికారులు ప్రైవేట్ పాఠశాలకు కొమ్ము కాస్తున్నారని విమర్శించారు. ఈ విషయంపై గత 2024 - 2025 సంవత్సరానికి గాను మొత్తం 698 అడ్మిషన్లు యు డయాస్ ప్రభుత్వ ఆమోదిత వెబ్ సైట్ లో కృష్ణవేణి పాఠశాల పేరు మీద ఉన్నాయని, అయిన మమ్మల్ని అడిగేవారు లేరని ఈ సంవత్సరం అనగా 2025 - 2026 సంవత్సరం కూడా అదే పాఠశాల అనగా కృష్ణవేణి లో అడ్మిషన్లు నమోదు అయి ఉన్నాయని, కానీ పాఠశాల బోర్డులు పాఠశాల విద్యార్థుల దుస్తులు, వ్యాన్లు మొత్తం కాకతీయ బ్రిలియంట్ పాఠశాల అని ఉన్నాయని తెలిపారు. పాఠశాలపై పలు మార్లు ఉన్నత అధికారులు అయిన జిల్లా కలెక్టర్ కు, జిల్లా విద్యాధికారికి, స్థానిక ఎంఈఓ కు ఫిర్యాదులు చేసిన చర్యలు తీసుకోలేదని, ఈ విషయం పై శుక్రవారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ కు అన్ని పూర్తి సాక్ష్యాధారాలతో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. వెంటనే పాఠశాలపై చట్ట పరమైన చర్యలు తీసుకొని పాఠశాలను సీజ్ చేసి విద్యార్థులను మోసం చేసిన కాకతీయ విద్యాసంస్థల యాజమాన్యం పై వారికి కొమ్ము కాస్తున్న అధికారులపై చీటింగ్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ విషయంపై త్వరలో జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో పూర్తి ఆధారాలతో కేసు పెడతామని తెలిపారు.

## వస్త్ర పుష్పాలంకరణకు హాజరైన ప్రణవ్




**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత గడ్డం కుమార్ మనుమరాలు నూతన వస్త్ర పుష్పాలంకరణ అదే గ్రామంలో శుక్రవారం జరుగ గా కుమార్ ఆహ్వానం మేరకు హుజురాబాద్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తో పాటు మండల పార్టీ అధ్యక్షుడు ఎక్కెటి రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, నల్ల కొండల్ రెడ్డి, ఏలే మధుసూదన్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు సోహెల్, లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్లు నల్లగొని సతీష్, కామిడి శ్రీపతి రెడ్డి, షాబుద్దీన్, రాజ్య తో పాటు తదితరులు హాజరై అమ్మాయిని ఆశీర్వదించారు.

## చల్లంగా చూడు రేణుక ఎల్లమ్మ తల్లి

**-- మడిపల్లి తాటి వనంలో సాూహిక వన భోజనాలు**

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** చల్లంగా చూడు రేణుక ఎల్లమ్మ తల్లి అని జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ గౌడ కుల బాంధవులు రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలోని తాటి వనంలో గల రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని గౌడ కులస్తులు కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకోని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు. గ్రామంలోని గౌడ కుల బాంధవులు అందరూ కలిసి కుటుంబ సమేతంగా తాటి వనంలో సామూహిక వన భోజనాలు నిర్వహించారు. గౌడ కుల బాంధవుల పైన అమ్మవార్ల దీవెనలు ఉండాలని గౌడ కులస్తుల ఇలవేల్పు కులదైవం అయిన రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త



## ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం,బుక్ స్టాల్స్ యజమాన్యాల పై చర్యలు తీసుకోవాలి

**-- ఏఐఎఫ్ డిఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీకాంత్**



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ పాఠశాల యాజ మాన్యాలపై, బుక్ స్టాల్ యాజమాన్యాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఏఐఎఫ్ డిఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో ఉన్న అన్ని ప్రైవేట్ స్కూల్స్ సిండికేట్ అయ్యారని, బుక్ స్టాల్స్ యజమాన్యాలతో ఒప్పందం చేసుకున్నారని, బుక్ స్టాల్స్ యాజమాన్యాల దగ్గరికి వెళ్లి తక్కువ ధర ఉన్న పుస్తకాలకు ఎక్కువ ధరలకు విక్రయించేలా ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరం మొదలు కాకముందే ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్న వారి పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ఉన్న బుక్ స్టాల్స్ ను తనిఖీ చేయాలని మండల విద్యాధికారి హేమలతను కోరారు.

## కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయం (కెజిబివి) లో వైద్య శిబిరం

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**




వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల కేశవపూర్ లోని కస్తూరిభా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో డాక్టర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో దగ్గు, జలుబు వంటి చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న 34 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయంలోని బాలికలకు డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, రక్త హీనత వల్ల వచ్చే ఆరోగ్య సమస్యల గురించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య, మెదడువాపు, టైఫాయిడ్, జాండిస్ వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధుల లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి క్లుప్తంగా బాలికలకు వివరించారు. చేతుల పరిశుభ్రత గురించి హ్యాండ్ వాష్ చేసే పద్ధతులు గురించి వివరించారు. బయటి తిను బండారాల జోలికి పోకుండా, మంచి పోషక పదార్థాలు తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, పాలు, పండ్లు, గ్రుడ్లు తీసుకున్నట్లయితే రక్త హీనత రాకుండా ఉంటుందని అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ కి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని బాలికలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంధ్యారాణి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్ వైజర్ అరుణ, విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ సుప్రియ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు సరళ, రమాదేవి, ఆశా కార్యకర్త స్వప్న, ఉపాధ్యాయులు, విద్యాలయ బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# చిప్ప కూడుతిన్న కవిత ది...ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును విమర్శించే స్థాయి కాదు

♦ బనకచర్లపై రాజకీయంగా లబ్ది పొందేందుకు కవిత మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదం.

♦ కేసీఆర్ గురించి కవిత మాట్లాడితే బాగుంటుంది.

♦ చిప్పకూడు తిని హైదరాబాద్ బిర్యానీ రుచి గురించి మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారు.

♦ టిడిపి మాజీ జిల్లా అధ్యక్షులు అక్కపాక తిరుపతి.



పెద్దపల్లి, ప్రభాతవార్త:

చిప్ప కూడుతిన్న కల్వకుంట్ల కవితది ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడును విమర్శించే స్థాయి కాదని టిడిపి మాజీ జిల్లా అధ్యక్షులు అక్కపాక తిరుపతి అన్నారు. బనకచర్ల వ్యవహారంపై స్పందిస్తూ మాట్లాడిన కవిత వ్యాఖ్యలపై అక్కపాక తిరుపతి ఆగ్రహం వ్యక్తంచేశారు. లిక్కర్ దందాలో దేశ వ్యాప్తంగా తెలంగాణ పరువు తీసి తీహార్ జైలులో నెలల తరబడి చిప్ప కూడు తిన్న కవిత ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై విమర్శలకు దిగడం అవివేకమని అన్నారు. సముద్రంలోకి వృధాగా పోతున్న గోదావరి వరద నీటిని పట్టుకుని, రాయలసీమ, పల్నాడు ప్రాంతాలకు సాగునీరు, తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ తాజా ప్రభుత్వ నిర్ణయం ద్వారా పోలవరం బనకచర్ల లింక్ ప్రాజెక్టుకు పరిపాలనాశక్తిని అందిస్తూ, రాష్ట్రం జల స్వావలంబన దిశగా ముందడుగు వేసేందుకు ఉపక్రమించిన నేపథ్యంలో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయంగా జరుగుతున్న విమర్శ, ప్రతి విమర్శలు ప్రజలకు సముచితంగా తెలిసే ఆస్కారం ఉండాలన్నారు. దీనిపై అర్ధవంతమైన చర్చ జరగాలని అక్కపాక కోరారు. ఇవేమి పట్టించుకోకుండా మనది మంగళవారం. మందిది సోమవారం అన్నట్లు బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు గాడి తప్పుతున్నాయని అన్నారు. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హైదరాబాద్ బిర్యాని తినిపించి దీనిపై అపెక్స్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడం లేదన్న కవిత విమర్శలు సరైనవి కాదని అన్నారు. కేంద్ర జలశక్తి వనరుల శాఖకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లు కూడా ఫిర్యాదులు చేశారని, దీనిపై సమాలోచనలు జరుగుతున్నాయని, కేంద్ర ప్రభుత్వంతో పాటు అదే విధంగా న్యాయస్థానాలు కూడా ఈ అంశంలో న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంటాయని, ఇవన్నీ పెట్టుకొని బనకచర్ల పై రాజకీయంగా లబ్ధి పొందేందుకు కవిత మాట్లాడుతున్న తీరు హాస్యాస్పదమని అన్నారు. చంద్రబాబు నాయుడుని విమర్శించే ముందు కవిత ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. మీ తండ్రి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గురించి కవిత మాట్లాడితే బాగుంటుందని అన్నారు. కాళేశ్వరం అక్రమాలపై కెసిఆర్, మీ బావ హరీష్ రావుల తీరుపై నోరు విప్పితే బాగుంటుందని కోరారు. అదేవిధంగా సోదరుడు కేటీఆర్ ఈ ఫార్ములా రేస్, డ్రగ్స్ దందా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కవిత స్పందిస్తే ప్రజలు హర్షిస్తారని పేర్కొన్నారు. లిక్కర్ దందాలో తీహార్ జైలులో చిప్పకూడు తిని హైదరాబాద్ బిర్యానీ రుచి గురించి మాట్లాడితే ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని గత పదేళ్లు విధ్వంసం చేసి అన్ని విధాల రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టిన మీ తండ్రి కేసీఆర్ పాలన గురించి ఎన్నో కథలు చెప్పవచ్చని ప్రజలు ఇంకా చెప్పుకుంటున్నారని అక్కపాక తిరుపతి విమర్శలు గుప్పించారు. ఈ విలేకరుల సమావేశంలో పెద్దపల్లి మున్సిపల్ అధ్యక్షుడు కొప్పుల మురళీ, ప్రధాన కార్యదర్శి పెర్క శ్రీనివాస్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## రసాయనిక ఎరువులు తగ్గించి,జీవన ఎరువులు వాడాలి

పెద్దపల్లి మండల వ్యవసాయాధికారి అలివేణి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రైతులు రసాయనిక ఎరువులు తగ్గించి, జీవన ఎరువులు వాడాలని పెద్దపల్లి మండల వ్యవసాయాధికారి అలివేణి సూచించారు. శుక్రవారం పెద్దపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ముఖ్యంగా రసాయనిక భాస్వరం ఎరువుల బదులుగా జీవన ఎరువులు అయినటువంటి బాసవరాన్ని కలిగించే బ్యాక్టీరియా పిఎస్‌బిని వాడాలని సూచించారు. రెండు కిలోల పిఎస్‌బిని 10 నుంచి 20 కిలోల సేంద్రియ ఎరువు లేదా పొడి పశువుల పేడలో కలుపుకొని ఒక ఎకరం భూమిలో సమానంగా చల్లుకున్నట్టయితే రైతులకి చాలా లాభదాయకంగా ఉంటుందని, అదే సమయంలో రసాయనక భాస్వరం ఎరువులను సగం నుండి పూర్తిగా తగ్గించుకోవచ్చని తెలియజేశారు. అజో స్పైరిలం బ్యాక్టీరియా పొడిని రెండు కిలోలని 20 కిలోల పశువుల పేడ లేదా సేంద్రియ ఎరువుల్లో లేదా వర్మీ కంపోస్టులో కలుపుకొని ఒక ఎకరా పొలానికి చల్లుకున్నట్టయితే యూరియా వాడకాన్ని దాదాపుగా సగానికి తగ్గించుకోవచ్చని తెలిపారు. రైతులందరూ ఎప్పటికప్పుడు వ్యవసాయ విస్తీర్ణాధికారులను సంప్రదిస్తూ లాభదాయకమైన సాగు యాజమాన్య పద్ధతులను చేపట్టాల్సిందిగా కోరారు. రైతులందరూ రైతు రిజిస్ట్రీని చేసుకోవాల్సిందిగా సూచించారు.

## సింగరేణి మహిళా రెస్క్యూ శిక్షణను పరిశీలించిన డైరెక్టర్


యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియా రెస్క్యూ స్టేషన్‌లో ఇనిషియల్ రెస్క్యూలో శిక్షణ తీసుకుంటున్న మహిళా ఉద్యోగులను సంస్థ డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్, పా కె.వెంకటేశ్వర్లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ సింగరేణి చరిత్రలో మొట్టమొదటిసారిగా సంస్థ పని చేస్తున్న మహిళా అండర్ మేనేజర్ మహిళా ఉద్యోగులకు రెస్క్యూలో శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణతో నవంబర్‌లో జరగనున్న ఆల్ ఇండియా మైన్స్ రెస్క్యూ పోటీలకు సింగరేణి మహిళా టీం పంపించడం జరుగుతుందని తెలిపారు. అందుకు తగిన విధంగా శిక్షణ అందించడం జరుగుతుందని, అత్యవసర పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనగలిగే నైపుణ్యం పెంపొందించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా జిఎం బి.వెంకటయ్య, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, రెస్క్యూ జిఎం శ్రీనివాస్ రెడ్డి, రెస్క్యూ సూపరింటెండెంట్ రాజేందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, ఇన్‌స్పెక్టర్ తిరుపతి, మోహన్, ట్రైనర్స్ కిషన్ రావు తదితరులున్నారు.

## ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని మార్కండేయకాలనీలోని శివసాయి మల్టీ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌లో పని చేస్తున్న సాలెహా బేగం అనారోగ్యంతో బాధపడుతుండగా విషయం తెలుసుకున్న డైరెక్టర్ కమల మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన స్పందించిన రూ.5వేల సహాయం శుక్రవారం అందజేశారు. అదేవిధంగా ఇదే కంపెనీలో పని చేస్తున్న ప్రశాంతినగర్‌లో నివాసముండే కేజీయా రాణి కుమార్తె పుల్లూరి అర్పిత నూతన వస్త్రలంకరణ సందర్భంగా రూ.5వేలు అర్పిత పేరుపై ఫిక్స్డ్ డిపాజిట్ చేసి, బాండ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కమల, సీనియర్ ఉద్యోగులు బండారి సరిత, దొంత కనకలక్ష్మి, జనగామ సుగుణ, గుండేటి సరిత, అనిశెట్టి స్వప్న, షేర్హోల్డర్ నాగుల శ్రీధర్ తదితరులున్నారు.

## యువకులకు తల్లితండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్

సత్ప్రవర్తనకై యువకుల బైండోవర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని విఠల్‌నగర్ లో కొంతమంది యువకులు కలిసి స్నేహితుని పుట్టినరోజు వేడుకలు ఇంట్లో జరుపుకొనే క్రమంలో స్నేహితుల మధ్య మాటమాట పెరిగి వాగ్వాదం జరిగింది. దీంతో ఇంట్లో నుండి గుంపుగా బయటకు వచ్చి రోడ్డు పైన బూతులు మాట్లాడుకుంటూ ప్రజాజీవనానికి భంగం కలిగే విధంగా ప్రవర్తించారు. సంఘటనకు సంబంధించిన సమాచారం పోలీస్ వారికి రాగా వెంటనే వారిని, వారి తల్లితండ్రులను పిలిపించి గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి కౌన్సిలింగ్ నిర్వహించారు. వారి తల్లితండ్రులు కూడా భవిష్యత్తులో తమ పిల్లలు ఎలాంటి చెడు ప్రవర్తనలు చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. నేర నియంత్రణ, సత్ప్రవర్తనకై ముందస్తు చర్యలలో భాగంగా ఒక సంవత్సరం వరకు ఎలాంటి చెడు ప్రవర్తన చేయకుండా వీరిని తహశీల్దార్ ముందు బైండోవర్ చేశారు. పిల్లల ప్రవర్తన, కదిలికలను తల్లిదండ్రులు గమనిస్తు ఉండాలని, వారు ఎవరితో స్నేహం చేస్తున్నారు, వారి స్నేహితుల ప్రవర్తనలు, అలవాటుల గురించి తెలుసుకోవాలని సూచించారు. ఎవరైనా పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజా జీవనానికి, ప్రజా శాంతికి భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే వెంటనే స్థానిక పోలీస్ వారికీ సమాచారం అందించాలని, పోలీస్ ఎల్లప్పుడూ ప్రజా భద్రత, రక్షణకు అందుబాటులో ఉంటుందని, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సంఘాలను బలోపేతం చేయాలి ఏపీఎం

ఓదెల, ప్రభాతవార్త:

ఓదెల మండలం కేంద్రంలోని మల్లికార్జున మండల సమాఖ్య కార్యాలయంలో నూతనంగా ఎంపిక కాబడిన గ్రామ సంఘం కమిటీ సభ్యులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం ను ఎస్ఈఆర్పి ,సిఈవో ఆదేశాల మేరకు శిక్షణా ఏర్పాటు చేసిన ఏపిఎం లతా మంగేశ్వరి ఈ శిక్షణ గ్రామ సంఘాలను ఏ విధంగా బలోపేతం చేయాలి, అనే కార్యక్రమాలను ,సేవలను ఏ విధంగా అందించాలి అనే వివరాలను శిక్షణ ఇవ్వడానికి ఎస్ ఈ పి ఆర్ నుండి సి ఆర్ పి కృష్ణవేణి, ఉపేంద్ర లు పాల్గొని ఈ శిక్షణ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆలేటి స్వప్న, ఎస్ ఇ ఆర్ టి సిబ్బంది సీసీలు మారేళ్ల శ్రీనివాస్, పాలితం మల్లయ్య, కొమురయ్య, విజయ, రాజకుమారి, అకౌంటెంట్ భవాని, పవన్ కుమార్ తో పాటు గ్రామ సంఘం పదాధికార్లు పాల్గొన్నారు.

## జూలై13న ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగకు ఘన సన్మానం

సన్మాన కార్యక్రమానికి ఆహ్వానించిన సింగరేణి ఎస్సీ సంక్షేమ సంఘం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు పొందిన సందర్భంగా జ్యులై 13న గోదావరిఖనిలో ఘన సన్మానం నిర్వహించనున్నారు. ఈ మేరకు శుక్రవారం మందకృష్ణ మాదిగను సింగరేణి ఎస్సీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కన్వీనర్ సొప్పదండి దుర్గా ప్రసాద్, సన్మాన సన్నాహక కార్యక్రమాల కమిటీ బొంకూరి మోహన్, మంతెన మల్లేష్, అడకాపురం చంద్రమోళి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, సన్మాన కార్యక్రమానికి ఆహ్వానించారు. అన్ని ఏరియాల నుంచి సింగరేణి ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని అపూర్వ సన్మాన కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు.

## సిఈఆర్ క్లబ్‌లో క్వార్టర్ల కౌన్సిలింగ్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ2 ఏరియా, జిడికె 11వ గని, ఓసిపి1 ఉద్యోగులలో ఇంతవరకు క్వార్టర్ లేని ఉద్యోగులకు, చేంజ్ ఆఫ్ క్వార్టర్స్ కౌన్సిలింగ్‌ను ఎస్ఓటూజిఎం ఎం.రాముడు ఆధ్వర్యంలో సిఇఆర్ క్లబ్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ కౌన్సెలింగ్‌లో 540 క్వార్టర్లకు గాను 200 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, కౌన్సిలింగ్‌కి 105 మంది హాజరయ్యారు. అందులో 69 మంది ఉద్యోగులు క్వార్టర్లను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలోఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, డిజిఎం అరవింద్ రావ్, ఇఇ సివిల్ ప్రతాపగిరి రాజు, డివైపిఎం వేణుగోపాల్, అజీజ్, నరేష్, షరీఫ్ మహమ్మద్, మమతా, నరేందర్ రెడ్డి, సమత తదితరులున్నారు .

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు: సిఐ కే.నాగరాజు



చిట్యాల, జూన్ 27, ప్రభాతవార్త

చిట్యాల మున్సిపాలిటీ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నార్కెట్పల్లి సీఐ కే నాగరాజు పేర్కొన్నారు. చిట్యాల పోలీస్ స్టేషన్లో మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన అఖిలపక్ష రాజకీయ నాయకుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం చేసే వారిపై, బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారిపై, నిరంతరాయంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై, మైనర్లు వాహనాలు నడిపిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. సోషల్ మీడియాలో మహిళల, యువతుల పట్ల అసభ్యంగా ప్రవరిస్తున్న వారిపై తగిన చర్యలు తీసుకుంటామన్నారు . ఆసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారాన్ని ఇచ్చిన వారి గోప్యతను పాటిస్తామని ఆయన ప్రజలకు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ పార్టీల నాయకులు మాట్లాడుతూ.. ఇకపై అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిని విడిపించి రక్షించేందుకు ఎలాంటి ప్రయత్నాల పైరోవిలు చేయమని, పోలీస్ స్టేషన్ కు రామని, పోలీసులకు విధులకు ఆటంకం కలిగించమని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి .క్రిష్ణనాయక్, ఎస్ ఐ అమ్రీస్ నసీహా, మున్సిపల్ మాజీ చైర్మన్ కోమిటిరెడ్డి చినవెంకట్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ శేపూరి రవీంధర్, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి క్రిష్ణ, మాజీ సర్పంచ్ జిట్ట నగేష్, మున్సిపాలిటీ కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ అధ్యక్షులు జడల చినమల్లయ్య, పొన్నం లక్ష్మయ్యగౌడ్, గుండాల సరేష్ గౌడ్, సీపీఎం కార్యదర్శి బొబ్బల సుధాకర్ రెడ్డి, బీజేపీ నాయకులు మాస శ్రీనివాస్, చికిలంమెట్ల అశోక్, కునూరు సంజయ్ దాస్ గౌడ్, కన్నెబోయిమహాలింగం, నాయకులు బెల్లి సత్తయ్య, మారగోని ఆంజనేయులుగౌడ్, ఇబ్రహీం, చేర్కుకుపల్లి శ్రీశైలం, బొబ్బల రామ్ రెడ్డి, మెట్టు మనోహర్, అగు అశోక్ పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలను ఆదుకోవడమే లక్ష్యం

## బిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాల నరసింహగౌడ్



**కట్టంగూర్, జూన్ 27, ప్రభాతవార్త,** కట్టంగూర్ మండలకేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి చెందిన కడమంచి చిన్న మారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ మండల నాయకులు, పెద్ది ఫౌండేషన్ చైర్మన్ పెద్ది బాల నరసింహగౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి రూపాయలు ఐదువేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బాలు గౌడ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవటం లక్ష్యంగా పనిచేస్తానని వెల్లడించారు. కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చౌగోని జనార్ధన్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెడ్డిపల్లి మనోహర్, ఐతగోని సైదులు, అంతటి రమేష్, మేడి రాములు, కళ్లెం నాగేశ్వరరావు, కడమంచి హుస్సేన్, యరుకల మల్లేష్ గౌడ్, పోగుల సాయి కుమార్ గౌడ్, గాంధీ నగర్ కాలనీ వాసులు లక్ష్మయ్య, చలమంద, భాష, వెంకన్న, శ్రీను, మహేష్, యాదగిరి, వీరస్వామి, స్వామి, భీమయ్య, లతీఫ్, గురు శెట్టి, తదితరులు పాల్గొన్నారు.

# వెలిమినేడు పాలసంఘం నూతన డైరెక్టర్లకు సన్మానం



**చిట్యాల రూరల్, జూన్ 27, ప్రభాతవార్త :** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహాయక సహకార యూనియన్ మదర్ డెయిరీ (పాల సంఘం) లో ఖాళీ అయిన డైరెక్టర్ స్థానాలకు శుక్రవారం ఎన్నికలు నిర్వహించగా డైరెక్టర్లుగా కొంపల్లి వెంకటేష్ గౌడ్, నోముల కళమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లను చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, అద్దెల లింగారెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, పాల సంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ సర్పంచులు దేశబోయిన మల్లమ్మ పాపయ్య, సామిడి మోహన్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి నాయకులు కొంపల్లి వెంకట్ రెడ్డి, చీమల వీరేశం, అంతటి నర్సింహ గౌడ్, టేకుల అంజిరెడ్డి, కాటం సత్తయ్య, ఏనుగు పద్మారెడ్డి, చిరగోని శ్రీశైలం, గోలి గణేష్, బైకాని నాగరాజు, చింతకింది వెంకటేష్, కూరాకుల సురేష్, సంఘం డైరెక్టర్లు ఏనుగు మల్లారెడ్డి, దేవిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మేడగోని అంజయ్య, ఏనుగు చంద్రకళ, ఉంగరాల పటేల్, గడ్డం సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# పాల సంఘం అధ్యక్షురాలిగా బత్తుల శారద ఎన్నిక



**చిట్యాల రూరల్, జూన్ 27, ప్రభాతవార్త :** చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తి దారుల మహిళ పరస్పర సహాయక సహకార సంఘానికి ( పాల సంఘం) ఖాళీ అయిన రెండు డైరెక్టర్ స్థానాలకు నూతనంగా ఇద్దరు ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన ఎన్నికల్లో పోల్ రెడ్డి శైలజ, అచ్చిన అంజమ్మలు మాత్రమే నామినేషన్లు వేయగా ఆయా డైరెక్టర్ స్థానాలకు వారు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కందిమళ్ల జోగారెడ్డి ప్రకటించారు. అనంతరం సంఘం అధ్యక్షురాలిగా బత్తుల శారదను డైరెక్టర్లు అందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు ఎన్నికల అధికారి ఆమెకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతిఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఆమెను పలువురు శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, బత్తుల నర్సింహ గౌడ్, కొయగూర నర్సింహ, బండ అంజయ్య, చెరుకు స్వామి, గోపగోని నర్సింహ, బత్తుల సత్తయ్య గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, దోర్నాల రామచంద్రయ్య, బుస్సు భిక్షపతి, గోపగోని నర్సింహ, బండ లింగస్వామి, గోపగోని రామదాసు, చెరుకు రామలింగం, నక్కిర్తి శ్రీను, రెడపాక రాములు, రెడపాక యాదయ్య, రెడపాక స్వామి, వలిగొండ శ్రీను, నమ్ముల నరేందర్, పోల్ రెడ్డి మహేందర్, రత్నం దశరథ, సంఘం డైరెక్టర్లు పాల్గొన్నారు.

# భూభారతిలో వచ్చిన రైతు సమస్యలు పరిష్కరించాలి : బిజెపి



**కట్టంగూర్, జూన్ 27, ప్రభాతవార్త,** భూ భారతిలో రైతుల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ బిజెపి ఆధ్వర్యంలో ఆర్డీవోకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి భూ భారతిలో వచ్చి ఫిర్యాదులను ఆలస్యం చేయకుండా వీలైనంత తర్వగా రైతుల సమస్యలను పరిష్కరించాలని, ఎందుకంటే గత ప్రభుత్వంలో కట్టంగూర్ మండలంలో భూములకు సంబంధించి అనేక ఫిర్యాదులు వచ్చినాయని, వాటిని ఈ రోజు వరకు కూడా పరిష్కరించలేదని ఆర్డీవోకు అందజేసిన వినతి పత్రంలో వివరించారు. ఇప్పటికైనా భూభారతిలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించి, రైతులకు న్యాయం చేయాలని వినతి పత్రంలో కోరారు. ఆర్డీవోకు వినతిపత్రం అందజేసిన వారిలో బిజెపి జిల్లా నాయకులు పబ్బు వెంకటేశ్వర్లు గౌడ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నీలం నాగరాజు గౌడ్, బూత్ అధ్యక్షులు గంజి ఆంజనేయులు, నాగచైతన్య పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## తాటిపల్లి బాలికల గురుకులంలో 6,7,8 తరగతికి ప్రవేశ పరీక్షలు

మల్యాల, ప్రభాతవార్త

మల్యాల మండలంలోని తాటిపల్లి లో గల బాలికల గురుకుల విద్యాలయంలో ఈ విద్యా సంవత్సరానికి గాను 6,7,8 తరగతిలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకై జూలై 3న స్కూల్ స్థాయి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మానస తెలిపారు, ఆసక్తిగల విద్యార్థులు తమ దరఖాస్తులను జూలై 1 లోగా అందజేయాలన్నారు,

## నిషేధిత మాదక ద్రవ్యాలపై విస్తృత తనిఖీలు :ఎస్సై నరేష్ రెడ్డి

చొప్పదండి ప్రభాతవార్త,



నిషేధిత మాదక ద్రవ్యాల పై చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. కమిషనరేట్ పరిధిలో నిషేధిత గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను నిరోధించడానికి కరీంనగర్ కమిషనరేట్ పరిధి లోని చొప్పదండి ఠాణా పోలీసులు బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. బస్టాండ్, పార్సిల్ కార్యాలయాలు, కిరాణా షాపులు, పాన్ షాపులు, హాస్టళ్లు, అనుమానిత ఇళ్లలో ఎస్సై నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ తనిఖీలు జరిగాయి. నార్కోటిక్స్ విభాగంలో ప్రత్యేక శిక్షణ పొందిన పోలీస్ జాగిలం, డాగ్ హ్యాండ్లర్ కానిస్టేబుల్ ఎ. శంకర్ ఈ తనిఖీల్లో పాలుపంచుకున్నారు.ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఎవరైనా వ్యక్తుల వద్ద ప్రభుత్వం నిషేధించిన గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు ఉన్నా, వాటిని విక్రయిస్తున్నట్లు సమాచారం ఉన్నా వెంటనే డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు తెలియజేయాలని చొప్పదండి పోలీస్ స్టేషన్ ఎస్సై నరేష్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. చొప్పదండి పరిధి లో ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు.

## గసికంటి కుమార్ కు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త,



ఉద్యమ కవి గాయకులు గసికంటి కుమార్ ను ఘనంగా సన్మానించారు., ఈ మేరకు సినిమా రచయిత తెలుగు భాష పండిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్లపల్లి చత్రపతి శ్రీనివాస్ ఆయనను ఘనంగా సన్మానించారు. మావురాల ఎల్లమ్మ బోనాల పై పాట ను ప్రముఖ సినీ గాయని మంగ్లీ తో పాడి, పాట చిత్రీకరణ చేశారు. గత 20 నాలుగు సంవత్సరాల నుండి ఎన్నో పాటలు పాడినప్పటికీ అతనికి గుర్తింపు రాలేదు అని ఆయన ఆవేదన చెందారు తెలంగాణ ఉద్యమకావులను గుర్తించాలని ఆయన కోరారు మంగ్లీ పాడిన పాటతో గస్కంటి కుమార్ పాట పాడుతూ చిత్రీకరణలో పాల్గొనడం అర్హనీయమని పేర్కొన్నారు.మావురాల ఎల్లమ్మ ప్రేమతో తనకంటూ ఒక ప్రత్యేకత చాటుకున్న కుమార్ ఈ పాట మంగ్లీ కుమార్ ఇద్దరూ నృత్యం చేస్తూఎంతో అద్భుతంగా నటించారని తెలిపారు పాట కూడా చాలా చక్కగా ఉందని వారు భవిష్యత్తులో ఇంకా ఎన్నో పాటలు చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో చొప్పదండి ఓంకార్ టిఫిన్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్ నిర్వాహకులు తాళ్లపల్లికనకయ్య, పాల్గొన్నారు

# ఆరోగ్య తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**-ముఖ్యమంత్రి సహాయ నిధి కళ్యాణ లక్ష్మి**

**చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్**

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

ఆరోగ్య తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష  ్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ అర్బన్, పట్టణ పరిదిలో అర్హులైన 76 మంది లబ్ధదారులకు కళ్యాణ లక్షి  ్మ,షాది ముబారాక్ ,18 లక్షల 80 వేల విలువ గల 54 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు..అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు.. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్‌ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల



కుప్పగా మార్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధిలో తీసుకెళ్తున్నారు.గత ప్రభుత్వం పెట్టిన ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నామన్నారు..రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు మహిళ తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం,500 కు సిలిండర్,10 లక్షల అరోగ్య శ్రీ,నూతన రేషన్ కార్డులు, సన్నం బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు...దేశంలోని అసమానతలు తొలగించి కుల మత భేదం లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఒక రోల్ మోడల్ గా కుల గణన చేసి నిలిచిందన్నారు.. కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం జరుగుతుందన్నారు.. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణ చేయడం జరుగు తుందన్నారు. వేములవాడ పట్టణాన్ని, రాజన్న ఆలయాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కృషి చేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అధికారులు లబ్ధిదారులు పాల్గొన్నారు

# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

చందుర్తి జూన్ 27 ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణ లక్షి  ్మ పథకం గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు,చందుర్తి మండల కేంద్రంలో 33 మందికి 33 లక్షల 3828 రూపాయల కళ్యాణ లక్షి  ్మ చెక్కులను, అలాగే 42 మందికి 16 లక్షల 46వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నిరుపేదల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తుందన్నారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,వైద్యం, విద్య తదితర రంగాలకు పెద్దపీట వేస్తున్నారని గుర్తు చేశారు, అనారోగ్య బారిన పడుతున్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్,ఎప్పటికప్పుడు ఎల్ఓసిలను అందజేయడం జరుగు తుందన్నారు, మండలంలో మోత్కరావుపేట రహదారి నిర్మాణానికి త్వరలోనే కృషి చేస్తామన్నారు, మండలంలో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు ముందుంటామన్నారు, ఈ కార్యక్రమంలో రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలకల తిరుపతి, వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, తాహసిల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు శ్రీనివాస్, మహేందర్ పెద్ద ఎత్తున నాయకులు ఇందూరి మధు, దూది శ్రీనివాసరెడ్డి, ధర్మపురి శ్రీనివాస్, గొట్టే ప్రభాకర్, పులి సత్యం గౌడ్ తో పాటు పెద్ద ఎత్తున లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మూడపల్లిలో ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

చందుర్తి,ప్రభాతవార్త:



చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో అధిక వేగంతో వెళ్తున్న ఇసుక ట్రాక్టర్లను శుక్రవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుక తరలించే క్రమంలో మితిమీరిన వేగంతో తిరుగుతున్న ట్రాక్టర్లను గ్రామస్తులు అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. ఇళ్ల మధ్యలో నుండి రహదారి ఉండడం వల్ల ఓ బాలుడు ప్రమాదం నుండి తపించుకొని బయటపడ్డాడని ఆందోళన వ్యక్తం చేశారు. రహదారి మీదుగా వాహనాలు నెమ్మదిగా వెళ్లాలని,దుమ్ము లేకుండా నీళ్లు చల్లాలని గ్రామస్తులు పలుమార్లు నిర్వాహకులకు చెప్పిన ప్రయోజనం లేకపోయిందన్నారు.సుమారు అరగంటసేపు ఇసుక ట్రాక్టర్లను అడ్డుకొని నిలుపుదల చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మైనర్లు వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణం అవుతున్నారని పోలీసులు చర్యలు తీసుకోవాలని

## కల్వర్టు పనులను అడ్డుకున్న రైతులు

ప్రభాతవార్త కొనరావుపేట:



సుద్దాల ఎక్స్ రోడ్డు నుండి మంగళ పల్లె వరకు చేపట్టిన తారు రోడ్డు నిర్మాణంలో భాగంగా చేపట్టిన కల్వర్టు పనులను సుద్దాల మంగళపల్లి రైతులు అడ్డుకున్నారు. సుద్దాల ఎక్స్ రోడ్డు నుండి మంగళపల్లి గ్రామాల మధ్యన కల్వర్టు తొలగించి గతంలో కంటే భారీ పైపులు వేయడం వల్ల పంట చేనులు కొట్టుకపోతాయని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. గతంలో ఉన్న కల్వర్టు వల్ల భారీ వర్షాలకు నష్టపోయామని మరింత పెద్ద పైపులు వేయడం వల్ల పంటలు చేతికి రావాలని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉన్న మాదిరిగా నిర్మిస్తే మల్కపేట రిజర్వాయర్ విడుదల చేసిన మీరే కాకుండా వర్షాకాలపు నీరు కూడా గతంలో పోవడం వల్ల మంగళ పల్లె బతుకమ్మ కుంట నుండి మారుపాక చెరువులోకి వెళ్లిపోతాయని అన్నారు. అలాకాకుండా సదరు కాంట్రాక్టర్ ఇప్పుడు చేపట్టే కల్వర్టు పనుల్లో పెద్ద పైపులు వేయడం వల్ల సుమారు 15 ఎకరాలు పంటలు కొట్టుకపోతాయని అన్నారు. అధికారులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించి రైతులకు నష్టం జరగకుండా కలవర్టు పనులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు

# వేములవాడ వార్త

## కురుమ సంఘం బోనాల జాతరలో చల్మెడ

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:



వేములవాడ పట్టణంలో సెటిలర్ కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పోచమ్మ తల్లి అమ్మవారికి బోనాల జాతర నిర్వహించారు. ఈ వేడుకకు బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్షీ  ్మనరసింహారావు హాజరయ్యారు. ముందుగా చల్మడ కురుమ సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పి చైర్పర్సన్ తుల ఉమ, సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, నాయకులు వాసాల శ్రీనివాస్, కమలాకర్ రెడ్డి, గోసుకుల రవి, గణేష్, కురుమ సంఘం అధ్యక్షులు గుంటి కనకయ్య, కురుమ సంఘం కులస్తులు సాయి కుమార్, చీమల మల్లేశం, బీరయ్య, ఏనుగుల శ్రీనివాస్, కృష్ణ, భక్తర్, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

చందుర్తి జులై 27 ప్రభాతవార్త:



చందుర్తి మండలం ఎన్గల్ గ్రామానికి చెందిన పాత్రికేయులు లాండే ప్రసాద్ కూతురు "రాఘవి"(17) ఇంటర్మీడియట్ విద్యార్థిని అనారోగ్యంతో మూడు రోజుల క్రితం మరణించగా బాధిత కుటుంబాన్ని బిఆర్ఎస్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు, అలాగే బండపల్లి గ్రామానికి చెందిన గడ్డం చిన్న సత్తిరెడ్డి అనారోగ్యంతో మరణించగా ఆయన కుటుంబాన్ని కూడా పరామర్శించారు, మనోహర్ రెడ్డి వెంట నాయకులు మాదాసు ప్రసాద్, తిరుపతి, పులి మనోహర్ ,కుసుంబ జనార్దన్, లింగంపల్లి తిరుపతి,బోరుగాయ గణేష్, లాండే రాములు, సత్తయ్య ప్రసాద్, కొండ లక్ష ్మణ్ గౌడ్,మల్యాల గంగనర్స య్య,సుధాకర్ రెడ్డి భగవాన్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

ఎంపీడీవో రాధ

చందుర్తి,జూన్ 27: ప్రభాతవార్త:



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని చం దుర్తి ఎంపీడీవో ఎంపీ డీవో రాధ అన్నారు.శుక్రవారం మం డల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలను తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటిం చాలి సూచించారు. వంటగది, స్టోర్ రూమ్ ను పరిశీలించారు, ఈ కార్య క్రమంలో ఎంపిఓ ప్రదీప్ కుమార్,జూనియర్ అసిస్టెంట్ రమాదేవి, కేజీ బీవీ ప్రత్యేక అధికారిని కల్పన ఉపాధ్యాయులు ఉన్నారు.

# మా భూమిలోకి మమ్మల్నే రానివ్వడం లేదు

**బెదిరింపులకు గురి చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి**

**మంథని,ప్రభాతవార్త:**



మా భూమిలోకి మమ్మల్నే రానివ్వకుండ బెదిరింపులకు గురి చేస్తున్నరని బాధితులు రాజనర్సు ఆరోపించారు. మంథనిలోని ప్రెస్‌క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మా తండ్రి గట్టయ్య 1981 సంవత్సరంలో గుంజపడుగు శివారులోని సర్వే నెంబర్ 385లో ఉన్న దేవళ్ల మల్లయ్యకు సంబంధించిన ఎకరం, దేవళ్ల పెద్ద అంకులక్కు సంబంధించిన ఎకరం భూమి మొత్తం రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేశారు.నాటి నుంచి మాతండ్రి ఆనంతరం తాము సాగు చేసుకుంటున్నాం.ఈ భూమి మా తండ్రి పేరిట పట్టా కాలేదు,1989లో సాదాబైనామా కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ మా తండ్రికి పట్టా కాలేదు. అదే విధంగా 2020లో సైతం కూడ పట్టా కోసం దరఖాస్తు చేసుకునప్పటికీ మా భూమికి పట్టా లేదు.అయితే దేవళ్ల శ్రీనివాస్ కుమారుడైన దేవళ్ల వెంకటేష్ ఈ భూమి తమదే అంటు ఈ నెల 26వ తేదిన భూమిలోకి వచ్చి తమతో గొడవకు దిగారన్నారు.ఎందుకు మా భూమిలో పనులను అడ్డుకుంటున్నరని అడగగా తమనే ఇష్టం వచ్చినట్లు తిడుతూ గొడ్డలితో చంపుతానని బెదిరించారన్నారు. దీనిని పక్కనే పొలంలో ఉన్న రాంపల్లి రాజమ్మ, రాచర్ల లక్ష్మీ,నర్సయ్య, బుచ్చయ్య సైతం అక్కడే ఉండి దీనిని గమనించారన్నారు.వెంకటేష్ ప్రభుత్వ ఉద్యోగం చేస్తు నాతో పాటు బోగే శ్రీనివాస్, బుర బుచ్చయ్య, రాచర్ల లక్ష్మీనర్సయ్య, రాపెల్లి రాజమ్మ, బరబద్దుల రాజయ్యల భూములను సైతం ఆక్రమించుకొని ఇబ్బందులకు గురిచేస్తున్నాడన్నారు. అతనిపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు విద్యాశాఖ ఉన్నతాధికారుల సైతం విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దీని పై సంబందిత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

## నిర్మాణంలో ఉన్న ఆర్‌ఓబి వద్ద విరిగిన క్లస్టర్ : రైల్ల రాకపోకలకు అంతరాయం

**నిర్మాణంలో ఉన్న ఆర్‌ఓబి వద్ద విరిగిన క్లస్టర్ : రైళ్ల రాకపోకలకు అంతరాయం మరమ్మత్తులు చేపట్టిన అధికారులు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**





పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కూనారం వద్ద నిర్మిస్తున్న రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి ఇనుప క్లస్టర్ విరిగిపోయింది.దీంతో కాజీపేట బల్లార్షా మధ్య నడిచే పలు రైళ్ల శుక్రవారం ఉదయం నుండి ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. పెద్దపల్లి కూనారం ఆర్‌ఓబి నిర్మాణంలో భాగంగా బ్రిడ్జికి సపోర్ట్‌గా పెట్టిన ఇనుప క్లస్టర్ విరిగి కిందకు కుంగడంతో అధికారులు వెంటనే అప్రమత్తమయ్యారు.ఆ మార్గంలో నడిచే రైళ్లను నిలిపివేసి మరమ్మత్తులను చేపట్టారు. ఒకవేళ క్లస్టర్ పూర్తిగా విరిగితే రైల్వే ట్రాక్‌పై పడి పెనుప్రమాదం జరిగి ఉండేది. విరిగిన క్లస్టర్ మరమ్మత్తులు అయ్యే వరకు రైళ్ల రాకపోకలను నిలిపి వేసే పరిస్థితి నెలకొనడంతో మంచిర్యాల,రామగుండం,రాఘవాపూర్, పెద్దపల్లి,కొలనూరు,జమ్మికుంట స్టేషన్లో రైళ్లను నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్రఇబ్బందులను ఎదుర్కొన్నారు.క్లస్టర్ విరిగిన కారణంగా 15 ప్యాసింజర్, గూడ్స్ రైళ్లను రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. దీంతో ప్రత్యామ్నాయం మార్గాల ద్వారా ప్రయాణికులు గమ్యస్థానాలు చేరేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతూ అసహనం వ్యక్తం చేశారు. రాత్రి వరకు మరమత్తులను పూర్తి చేసి రైళ్ల రాకపోకలను పునరుద్ధరిస్తామని రైల్వే అధికారులు తెలిపారు.

## గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నేతల ముందస్తు అరెస్ట్

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్ పంచాయతీరాజ్ కమిషనరేట్ కార్యాలయం ముందు ధర్నాకు వెళ్లారని అంతర్గాం మండల గ్రామ పంచాయతీ వర్కర్ యూనియన్ సిఐటియు నాయకులు తుదూరు శ్రీనివాస్, కత్తెర మల్ల రాజలింగు, కాల్వ ముత్యాలు, ఉప్పులేటి రాజశేఖర్, వివి శ్యామ్, పోచం పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్ట్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించమంటే అరెస్ట్‌లు చేయడం సరికాదని సిఐటియు జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, నాయకులు ఆడారి నర్సింగ రావులు ఖండిరచారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ వెళ్లకుండా అడ్డుకుంటూ అరెస్టులు చేయిస్తుందని, ప్రజా ప్రభుత్వం అంటూనే ప్రజల గొంతుకను నొక్కేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ విధానం మార్చుకొని గ్రామ పంచాయతీ కార్మికుల పెండిరగ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## కస్తూరిబా లో అసిస్టెంట్ కుక్ పోస్ట్

**చివరి తేదీ జూన్ 28న. ఎం ఈ ఓ రమేష్**

**ఓదెల, ప్రభాతవార్త:**



ఓదెల మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిలో అసిస్టెంట్ కుక్కు ఉద్యోగ పోస్టుకు దరఖాస్తులు చేసుకోవడానికి జూన్ 28 శనివారం రోజున సాయంత్రం ఐదు గంటలకు దరఖాస్తులు స్వీకరించబడతాయని అదేవిధంగా విద్య అర్హతలు పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలి ఏదేని గురుకుల సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో వంట చేసిన అనుభవం ఉండాలి మండల విద్యాధికారి వై రమేష్ తెలిపారు.

## ముందస్తుగా గ్రామపంచాయతీ కార్మికుల అరెస్ట్

**జూలపల్లి,ప్రభాతవార్త:**



గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపై రాష్ట్ర కమిటీ రాష్ట్ర అధ్యక్షులు గ్యార పండు రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకయ్య జిల్లా అధ్యక్షులు ముత్యం రావ్ ఆధ్వర్యంలో ఛలో హైదరాబాద్ పంచాయతీ రాజ్ కమిషనర్ కార్యాలయం ముట్టడికి శుక్రవారం పిలుపునివ్వగా పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలాల్లో కార్మికులు తరలి వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు మాట్లాడుతూ,అక్రమ అరెస్టులకు గ్రామ పంచాయతీ కార్మికులు భయపడేది లేదని అక్రమ కేసులు ఎన్ని పెట్టి న న్యాయం కోసం పోరాడుతామని అన్నారు.గత 3నెలలుగా వేతనాలు అందక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని,మల్టి పర్పస్ విధానము రద్దు చేయాలని, జీతాలు పెంచాలని పలు డిమాండ్లతో న్యాయ పోరాటం చేస్తున్న మాపై ముందస్తు అరెస్టు చేసి అక్రమ కేసులు పెట్టడం సరికాదని అన్నారు.ఈ కార్యక్రమంలో మధు,పురుషోత్తం, అంజి, తిరుపతి, అప్పర,భాస్కర్, సూర్యనందం,చంద్రమోళి,లక్ష్మణ్, సంపత్ పాల్గొన్నారు.

## ఈ నెల 29న మాదిగల ఆత్మీయ సమ్మేళనం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ఈ నెల 29న మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం కరీంనగర్ జిల్లాలో జరుగుతుందని మాదిగ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కో ఆర్డినేటర్ ఆసంపల్లి నాగరాజు, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర బాధ్యులు మామిడిపల్లి బాపయ్య, సిపిఐ నాయకులు సదానందం తెలిపారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆత్మీయ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తోపాటు ఏడుగురు మాదిగ ఎమ్మెల్యేలకు ఘన సన్మానం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పార్టీలకు అతీతంగా మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈర్ల సురేందర్, అక్కపాక తిరుపతి, కల్లెపల్లి అశోక్, కుక్క శ్రావణ్, బొంకూరి, శ్రీధర్, శ్రీనివాస్, నరేందర్, కుక్క అశోక్, బచ్చలి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి కలెక్టర్ కోయ శ్రీ హర్షను పెద్దపల్లి జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గాండ్ల రమేష్ పటేల్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమస్యలపై విన్నవించారు.కలెక్టర్ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎండి.అఫ్రోజ్ ఖాన్, కోశాధికారి కొండా సాయి కిరణ్,ఉపాధ్యక్షులు జె.తిరుపతి,పద్మ,సంయుక్త కార్యదర్శి చంద్రయ్య, ఎండి.ఖాదర్, సుజిత్ కుమార్,మహబూబ్,శివ తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన అధికారికి సన్మానం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణి జీడీకే కోల్ మైన్ ప్రాజెక్టు ఆఫీసర్‌గా డి.రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్‌కు శాలువా కప్పి, పూలబొకే అందజేసి గని అధికారులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ అనిల్ గబాలే, గని రక్షణాధికారి, సిఎంఒఎఐ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పొనగోటి శ్రీనివాస్, ప్రాజెక్ట్ ఇంజనీర్ పి.రమేష్, సిఎంఒఎఐ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పెరుమాళ్ల శ్రీనివాస్, ఆఫ్ లోడిరగ్ ఇన్‌ఛార్జి గంధం రాములు, సీనియర్ సర్వే ఆఫీసర్ దీటి చంద్రమోళి, మహేష్ తదితరులున్నారు.

## ఘనంగా డివికె 3వ వర్ధంతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సిపిఐఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి దుర్గంపూడి వెంకట కృష్ణ (డివికె) 3వ వర్ధంతిని శుక్రవారం గోదావరిఖనిలోని టియుసిఐ కార్యాలయంలో సిపిఐఎంఎల్ ప్రజాపంథా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డివికె చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సిపిఐఎంఎల్ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ మాట్లాడుతూ విప్లవ ఉద్యమానికి వన్నె తెచ్చిన నాయకుడు, ఆదర్శ విప్లవ కమ్యూనిస్టు నేత, ప్రజాపంథా పోరాటాలకు పునాది వేసిన ఉద్యమ నిర్మాణకర్త దుర్గంపూడి వెంకట కృష్ణ (డివికె) ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు గొల్లపల్లి చంద్రయ్య, గూడూరి వైకుంఠం, మార్త రాములు, పుల్లూరి నాగభూషణం, కలువల రాయమల్లు, బూపిపాక దేవయ్య, ధర్మాజీ నరసయ్య, గాజుల సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

## మల్టీ పర్పస్ వర్కర్ల ముందస్తు అరెస్ట్

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లాలోని బీర్పూర్ మండలంలో ని మల్టీపర్పస్ వర్కర్ల ఆధ్వర్యంలో మల్టీ పర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలని, జీ వో నెంబర్ 51 నీ సవరించి పాత పద్దతిలోనే కేటగిరీల వారీగా విధులు నిర్వహించాలని జీవో నెంబర్ 60 ప్రకారం కేటగిరీల వారీగా విధులు నిర్వహిస్తున్న వారికి వేతనాలు చెల్లించాలని , వేతనాలు పెంచాలని స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని, ప్రమోషన్లు ఇవ్వాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే గ్రామ పంచాయతీ కార్మిక సిబ్బంది కి గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెలా నెలా ఒకటో తేదీన వేతనాలు ఇస్తామని ఇచ్చిన హామీలతో పాటు ఎలక్షన్ లో ఇచ్చిన హామీల మ్యాన్ పేస్టు అమలు చేయాలని పర్మినెంట్ చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ శుక్రవారం రోజున చలో పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ ఖైరతాబాద్ హైదరాబాద్ నందు ధర్నా కార్యక్రమము వెళ్తున్న సిబ్బంది ని బీర్పూర్ పోలీస్ వారు ముందస్తు అరెస్ట్ చేసినట్టు మల్టీ పర్పస్ వర్కర్స్ యూనియన్ సభ్యులు తెలియజేశారు. అరెస్టు చేసిన వారిలో బేతి లచ్చన్న , ఎండి నదీమ్, పుదారి గంగాధర్ , మంద రమేష్,గొర్ల గోపాల్ ,నర్సయ్య వికాస్ ఉన్నారని మండల యూనియన్ అధ్యక్షులు లక్ష్మణ్ తెలిపారు.

## నాణ్యత లోపిస్తున్న రోడ్డు

### -రోడ్డుపై కూరుకుపోయిన వాహనం

### -ఇబ్బందులు పడ్డ ప్రజలు

ప్రభాతవార్త కొనరావుపేట:



నాణ్యత లోపిస్తున్న రోడ్డు పనులు కాంట్రాక్టర్ నిరక్ష్యంగా చేయడం వల్ల ఒ వాహనం కూరుకుపోయింది దీంతో వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయి ప్రజలు వ్యవసాయ కూలీలు ఇబ్బం దులు పడ్డారు. కోనరావుపేట మండలం సుద్దాల ఎక్స్ రోడ్డు నుండి మంగళపల్లి వరకు తార్ రోడ్ నిర్మాణం పనులు సదరు పనులు చేపట్టారు. కాగా మంగళ పల్లె సుద్దాల ఎక్స్ రోడ్ మధ్య ఉన్న కల్వర్టు నిర్మాణం లో భాగంగా ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డు నిరక్ష్యంగా చేయడం వల్ల ఒక వాహనం కూరుకుపోయింది. వాహనదారులు ఎన్ని ఇబ్బందులు పడ్డ బయటకు రాకపోవడం తో అందులో ఉన్న సామగ్రిని తొలగించి జెసిపి ధర బయటకు తీశారు దీంతో సుమారు మూడు గంటలు వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సదరు కాంట్రాక్టర్ పనులపై నిరక్ష్యం వహించకుండా సంబంధిత అధికారులు దృష్టి సారించాలని పలు గ్రామాల ప్రజలు వాహనదారులు కోరుతున్నారు.

## సింగరేణి ఆర్జీ 2 ఏరియాను నైవేలి లిగ్నైట్ మాజీ డైరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాను నైవేలి లిగ్నైట్ మాజీ డైరెక్టర్ కె.మోహన్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సంద ర్భంగా ఏరియా జీఎం బి.వెంకటయ్య, ముఖ్య అధికారులతో సమావేశం అ య్యారు. సంస్థలో ఒడిదు డుకులు సర్వసాధారణమని, వాటిని అధిగమించడానికి అధికారులు ముందు చూపుతో ముందుకు వెళ్లాలని అన్నారు. భవిష్యత్ కార్యాచరణను ముందే ప్రణాళిక వేసుకొని ఉండాలని, అలాగే భారతదేశ అవసరాల దృశ్య గ్రీన్ ఎనర్జీ, గ్లోబలైజేషన్ వంటి అంశములపై ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నూతన సాంకేతిక విధానాన్ని తీసుకురావాలని సూచించారు. అనంతరం ఆయనను జీఎం, అధికారులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజీఎం రాముడు, సివిల్ డిజీఎం ధనుంజయ, డిజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద రావు, డిజీఎంలు మురళీకృష్ణ, వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ ఎస్ఇ పర్చేజ్ వందరీనాథ్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఐటి ప్రోగ్రామర్ ట్రైనీ అశ్వనీ తదితరులు పాల్గొన్నారు.

## రూట్ మార్చిన టిఎస్ ఆర్టిసీ.. టూరిజం వైపు అడుగులు..

(మొదటి పేజీ తరువాయి)

ఒక ఆర్టీసీ డిపో పరిధిలోని 400-500 కిలోమీటర్ల లోపు ఉన్న పరిధిలోని అధ్యాత్మిక కేంద్రాలకు, పర్యాటక కేంద్రాలకు ఒక్కరోజే 5400మంది ప్రయాణికులను ముందస్తుగా టికెట్ రిజర్వేషన్ చేసినవారికి ఉదయం 6గంటల నుండి, రాత్రి 8గంటల వరకు 150 బస్సులు రాష్ట్రంలోని నలుమూలాలు చుట్టు చుట్టివచ్చాయి. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఆర్టీసీ డిపో నుండి డిపో మేనేజర్ రవీంద్రనాథ్ గత 10రోజులుగా విస్తృతమైన ప్రచారం, మీడియా, సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేసి హుజురాబాద్ బస్టాండ్ నుండి ఒక వ్యక్తి కేవలం 700 రూపాయల చొప్పున, పిల్లలకు 400 చొప్పున అడ్వన్స్ బుకింగ్ చేసి, శుక్రవారం ఉదయం వచ్చిన ప్రయాణికులతో బస్సు ముందు కొబ్బరికాయ కొట్టి, డిపో మేనేజర్ రవీంద్రనాథ్, ఆర్టీసీ సిబ్బంది పచ్చ జెండా ఊపి బస్సును ప్రారంభించారు. హుజురాబాద్ నుండి బయలుదేరిన బస్సు స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి ఆలయం, అక్కడి నుండి బయలు దేరి కొలనుపాకలోని జైన దేవాలయంతో పాటు 13శతాబ్దంలో ప్రతిష్టించిన సోమనాధేశ్వర శివాలయాన్ని ప్రయాణికులకు దర్శింపజేసారు. భోజనాల అనంతరం వరంగల్‌లోని భద్రకాళి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని, హుజురాబాద్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. ప్రయాణికులకు పులిహోర, మినరల్ వాటర్ సౌకర్యం ఉచితంగా కల్పించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆర్టీసీ కార్పోరేషన్‌ను మరింత ఆర్థికంగా బలోపేతం చేస్తూ, రాష్ట్రంలోని ప్రజానీకానికి తక్కువ ఖర్చుతో సురక్షితమైన భద్రతతో కూడిన రవాణా సౌకర్యం కల్పించి, రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాలలోని ఆధ్యాత్మిక కేంద్రాలకు, పర్యాటక కేంద్రాలకు ఎక్కడికైన సరిపడ ప్రయాణికులు సిద్దమైతే ఆర్టీసీ బస్సులు నడపడానికి సిద్ధంగా ఉన్నట్లు డిపో మేనేజర్ రవీంద్రనాథ్ తెలిపారు. కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని హుజురాబాద్ నుండి ఒక బస్సు బయలుదేరగా, కరీంనగర్, మెట్‌పల్లి, గోదావరిఖని, వరంగల్ డిపోల నుండి రెండేసి బస్సుల చొప్పున అనేక అధ్యాత్మిక కేంద్రాలకు బయలుదేరి వెళ్లాయి. ఒక్క యాదగిరి గుట్టలోనే 50 ఆర్టీసీ బస్సులు ప్రయాణికులను చేరవేసాయి. ఆర్టీసీ అధికార యంత్రాంగం చాలా కాలం తర్వాత తెలంగాణ టూరిజం మాదిరిగానే ఆర్టీసీ టూరిజం పేరున ప్రజలకు చేరువై వారు కోరుకున్న ప్రదేశాలకు తీసుకెళ్లడానికి సంసిద్ధం కావడం. దీనికి తోడు ఆహారం, మంచినీరు అందించడం పట్ల ప్రయాణికులు ఆర్టీసీ తీరు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## 91 శాతం సన్న బియ్యం పంపిణీ పూర్తి

### -పౌరసరఫరాల అధికారి జితేందర్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లాలో మొత్తం 3,18,731 రేషన్ కార్డుదారులు ఉండగా 2025 జూన్ 27 వరకు 2,90,517 రేషన్ కార్డు దారులు చౌకధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం లబ్ది పొందారని దీనికి గాను జిల్లాలో 91 శాతము సన్న బియ్యము పంపిణీ పూర్తి అయిందన్నారుజగిత్యాల జిల్లా పౌరసరఫరా అధికారి జితేందర్ రెడ్డి మాట్లడుతూ ఇట్టి సన్న బియ్యము పంపిణీ ప్రక్రియ ఈ నెల 30 వ తేదీ వరకు గడువుందని ఈనెల తరువాత తదుపరి పంపిణీ ప్రక్రియ కొనసాగదని అన్నారు కావున ఇంకను రేషన్ బియ్యం తీసుకొని కార్డుదారుల ఎలాంటి ఆందోళన చెందకుండా త్వరితగతిన చౌకధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం తీసుకోగలరని తెలిపారు రేషన్ కార్డుదారులు సన్న బియ్యమును అక్రమంగా అమ్మిన కొనుగోలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనుచు, తీసుకోవడమే కాకుండా వారి రేషన్నార్డును తొలగించడం జరుగునని జరుగుతుందని తెలియజేశారు.

## ఐఎన్‌టియుసి నేతల సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 3 ఓసిపి నూతన మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన రావుల పాపయ్యను ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం మర్యాద పూర్వకంగా స్వాగతించి, శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 3 ఏరియా ఉపాధ్యక్షులు కోట రవీందర్ రెడ్డి, గని పిట్ కార్యదర్శి వెంకటస్వామి, నాయకులు జక్కుల దామోదర్ రావు, సాంబయ్య, సదానందం, శైలజతోపాటు ప్రాజెక్ట్ అధికారి జింగిటి రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణానికి శంకు స్థాపన

ఎండపల్లి - ప్రభాతవార్త:



జులై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలను నిర్మించుకోవడంలో భాగంగా మండల కేంద్రంలో జగిత్యాల జిల్లా ఇంచార్జ్ చెన్నూరు శ్రీనివాస్ ఉమ్మడి వెలగటూర్ మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం కోసం పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వద్మాపురం అశోక్, మండల కార్యదర్శి ఎనగందుల సంతోష్, సోషల్ మీడియా కన్వీనర్ బచ్చల వినయ్, గ్రామ శాఖ అధ్యక్షులు కనుకుట్ల రఘు అరెల్లి అనిల్, చిలుక అనిల్, ఎమ్మార్పీఎస్ నాయకులు మహేష్,అజయ్, బన్ను ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవగాహనతో టీబిని నివారించవచ్చు

### -టిబి చాంపియన్ శిక్షణ కార్యక్రమం

ఎండపల్లి,ప్రభాతవార్త:



మండలంలోని అంబారిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీవీ చాంపియన్ శిక్షణ కార్యక్రమం జరిగినది.శిక్షణ కార్యక్రమం లో భాగంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్ పాల్గొని,టీబీ చాంపియన్స్ గ్రామాల్లో ఇవ్వవలసిన శిక్షణ శిక్షణలో భాగంగా టీబి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు టీబీతో బాధింపబడుతున్నటువంటి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలు,మందుల గురించి, చేసుకోవాల్సిన పరీక్షల గురించి విలువైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారులు డాక్టర్ లవ కుమార్ డాక్టర్ స్వరూప డి పి హెచ్ ఎన్ ఓ రమణవల్లి సిహెచ్ఓ జగన్నాధం సూపర్వైజర్స్ మనోరమ చంద్ర లీల శ్రీనివాస్ డిస్టిక్ లీడ్ రవి అంబారి పేట అలాగే వెల్గటూర్ ఆశాలు టీబి చాంపియన్స్ పాల్గొన్నారు

## పిఎ టూ జిఎం గదిని ప్రారంభించిన జిఎం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 జీఎం కార్యాలయంలో ఆధునీకరించిన పిఎ టు జిఎం గదిని ఏరియా జీఎం బి.వెంకటయ్య శుక్రవారం పూజలు నిర్వహించి, ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నైవేలి లిగ్నైట్ మాజీ డైరెక్టర్ కె.మోహన్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటూజిఎం రాముడు, డిజిఎంలు ధనుంజయ, పి.అరవింద రావు, మురళీకృష్ణ, వెంకట రామచంద్ర, ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ, ఎస్ఇ పర్చేజ్ వందరీనాథ్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి జె.సునీత, ఐటి ప్రోగ్రామర్ ట్రైనీ అశ్వనీ, జీఎం ఆఫీసు ఫిట్ సెక్రెటరీ మహేందర్, జిఎం పిఎలు కృష్ణ మూర్తి, చిరాగ్ పటేల్, వారి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి నుండి ప్రతి విద్యార్థిని ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలి

**-భవిత కేంద్రాలను బలోపేతం చేయాలి**

**-విద్యాశాఖ సమీక్ష సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**






స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న వారిని పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్లో చేర్పించి వారిని మరింత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ సమీక్ష సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మహిళా గ్రూపులలోని సభ్యుల్లో అర్హతను బట్టి పదవ తరగతి, ఇంటర్ ఓపెన్ స్కూల్లో ప్రవేశాలు పొందేలా చూడాలన్నారు. వారందరినీ ప్రోత్సహిస్తూ వారి విద్యను కొనసాగించేందుకు జిల్లా యంత్రాంగం నుండి తగు చర్యలు తీసుకుంటా మన్నారు. పదవ తరగతి అడ్వాన్స్డ్ సప్లమెంటరీ లో జిల్లా నుండి 270 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 267 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. అంగన్వాడీల నుండి పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసిన ప్రతి ఒక్కరిని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించే విధంగా చూడాలని తెలిపారు. ప్రాథమిక విద్య పూర్తి చేసుకున్న ప్రతి విద్యార్థి స్థానికంగా ఉండే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేరేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వం తరఫున ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, వసతులు, వినూత్న రీతిలో బోధన విధానం వంటి అంశాలను వారికి వివరించాలని సూచించారు. ఒకే ప్రాంగణంలో ఉండే అంగన్వాడి, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులు నూరు శాతం మంది ఆ ప్రాంగణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు లేదా ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే ప్రవేశం తీసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. విద్యాశాఖ తరఫున యూట్యూబ్ ఛానల్ ని స్థాపించాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ ఛానల్ ద్వారా జిల్లాలోని అన్ని పాఠశాలలు, క్రీడా పాఠశాల, అంధుల పాఠశాల, కేజీబీవీలు భవిత కేంద్రాల్లో మోడల్ స్కూల్ లో జరిగే కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అన్నారు. భవిత కేంద్రాలను బలోపేతం చేయాలని ఆదేశించారు. మానసిక, శారీరక దివ్యాంగులకు భవిత కేంద్రాల ద్వారా విద్యని అందిస్తున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. వారు చదువుకునేందుకు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, సహాయం గురించి తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీధర్, మెప్మా పీడీ వేణుమాధవ్, డీఈవో మొండయ్య, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, కోఆర్డినేటర్లు ఆంజనేయులు, మిల్కూరి శ్రీనివాస్, అశోక్ రెడ్డి పాల్గొన్నారు.

# పేదవారికి ఇండ్లు ఇవ్వని బిఆర్ఎస్ ప్రభుత్వం

**పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరామారావు**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:**





బి ఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు లేని వారికి పది సంవత్సరాలు పాలించిన ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదని పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు మండలంలోని జాఫర్ ఖాన్ పేట, ఎదులాపూర్, పెద్దరాతుపల్లి, వెన్నంపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోసి లబ్ధిదారులకు పత్రాలు శుక్రవారం ఆయన అందజేశారు జాఫర్ ఖాన్ పేట, గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనం పెద్దరాతుపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లె ధవాఖాన భవనాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 5 లక్షల నిధులతో ఇందిరమ్మ మంజూరు చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అర్హులైన లబ్ధిదారులకు ఇంద్రమ్మ ఇల్లు మంజూరు చేసిందన్నారు. కూనారం వ్యవసాయ పరిశోధన కేంద్రం రావడానికి కృషి చేసిన గొప్ప వ్యక్తి మాజీ ఎమ్మెల్యే గిట్ల ముకుంద రెడ్డి అన్నారు. వ్యవసాయ పరిశోధన కేంద్ర అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తామన్నారు. కూనరం వ్యవసాయ పరిశోధన కేంద్రంలో అగ్రికల్చర్ బీఎస్సీ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. పెద్దపల్లి లో బస్సు డిపో పూర్తయితే ప్రతి గ్రామానికి బస్సు వస్తుంది అన్నారు. . అనంతరం మండల కేంద్రంలో నీ ఫంక్షన్ హాల్లో కొత్త రేషన్ కార్డ్స్ కళ్యాణ లక్ష్మి త్ర, షాదీ ముబారక్ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ పత్రాలను స్థానిక నాయకులతో కలిసి పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ జగదీశ్వరరావు మార్కెట్, చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి మండల మాజీ జెడ్పిటిసి గోపగా నీ సారయ్య గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు గాజ నవీన సదయ్య ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పలు గ్రామాల ప్రజలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# పకడ్బందీగా సిఆర్పి విధులు నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**విద్యా శాఖ వర్క్ అడ్జెస్ట్ మెంట్, పాఠశాలల నిర్వహణపై సమీక్ష**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

పకడ్బందీగా సిఆర్పి విధులను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్లో సంబంధిత విద్యా శాఖ అధికారులు, సిఆర్పిలతో విద్యా శాఖ వర్క్ అడ్జెస్ట్ మెంట్, పాఠశాలల నిర్వహణపై సమీక్షి ంచారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, జిల్లా పరిధిలో ప్రభుత్వ పాఠశాలలకు ఉపాధ్యాయుల వర్క్ అడ్జెస్ట్ మెంట్ పారదర్శకంగా జరగాలని ఎటువంటి పైరవీలకు ఆస్కారం లేకుండా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఎక్కడైనా పాఠ్యాంశాలు ఏకరూప దుస్తులు లోటు ఉంటే ఆ జాబితా అందించాలని అన్నారు. మండల కేంద్రాల్లో ఉన్న భవిత కేంద్రాలను సైతం సిఆర్పిలు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిసిడిఓ కవిత, ఎస్ఓ మల్లేష్, పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

















